

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 9, మార్చి 2024 — 8 పేజీలు

టిడిపి హయాంలోనే ముస్లింలకు సముచిత స్థానం

శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్ సాబ్

విశాలాంధ్ర-మదనపల్లి: మైనారిటీ అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ ఎనలేని కృషి చేసిందని శాసనమండలి మాజీ చైర్మన్ ఎం.ఎ.షరీఫ్ పేర్కొన్నారు. గురువారం రాత్రి మదనపల్లెకు విచ్చేసిన శాసనమండలి మాజీ చైర్మన్ ఎం.ఎ.షరీఫ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ కార్యదర్శి, ముస్లిం మైనారిటీ నేత పఠాన్ ఖాదర్ ఖాన్ స్వగృహానికి విచ్చేశారు. పఠాన్ ఖాదర్ ఖాన్ ఆద్వర్యంలో సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జామీయ మసీదు నందు ప్రత్యేక ప్రార్థనలు చేసారు. అనంతరం పఠాన్ ఖాదర్ ఖాన్ స్వగృహంలో ముస్లిం మైనారిటీ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ముస్లిం మైనారిటీలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని, వైసిపి ప్రభుత్వం వాటిని రద్దు చేసి తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. రాబోయే ఎన్నికలలో ప్రతి ముస్లిం మైనారిటీ తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారులి లిఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు షాజహాన్ బాషా, నాదెళ్ల విద్యాసాగర్, నిమ్మనపల్లి సాజిద్, బాలు స్వామి, షేక్ భావజాన్ తదితరులు పాల్గొన్నారు.

శివపార్వతుల కళ్యాణంలో పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మహా శివరాత్రి పండుగను పురస్కరించుకొని మండలంలోని నంగనూరుపల్లె గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి, సతీమణి రాచమల్లు రమాదేవిలు పాల్గొని స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. సృష్టికి మూలం శివ పార్వతులే అని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా చూడాలని ఈ శివపార్వతులను కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శావలి లక్ష్మిదేవి, వెంకటరాముడు, ఎంపీటీసీ కృష్ణపాటి సంధ్య, మంజునాధ శర్మ, ఉపసర్పంచ్ గంగయ్య, వైకాపా గ్రామ నాయకుడు యాలం శంకరయ్య, నడిపి గుర్రప్ప, డాక్టర్ గుర్రప్ప, నాగమునయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే సీఎం లక్ష్యం : ఎమ్మెల్యే డా. సుధీర్

విశాలాంధ్ర -మైలవరం :రాష్ట్రంలోని పేదల సంక్షేమ మే సీఎం జగన్ లక్ష్యమని జమ్మలమడుగు ఎమ్మెల్యే డా. సుధీర్ రెడ్డి అన్నారు .శుక్రవారం ఉదయం మండలంలోని వేపరాల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్, బిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి మాట్లాడుతూ రాష్ట్ర ములోని పేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన వారి సంక్షేమమే సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయం వ్యవస్థ దేశానికే ఆదర్శం అని అన్నారు. నవరత్నాలు పథకం ద్వారా అర్హులైన ప్రతి ఇంటికి వాలంటీర్ ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్ కే చెందుతుందని తెలిపారు. సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అందరికి చేరుతున్నాయని అందుకే ఓర్వలేక ప్రతిపక్ష నేత సీఎం జగన్ పై విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు.సీఎం, కడప పార్లమెంట్ సభ్యులు అవినాష్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. రానున్న ఎన్నికలలో మళ్ళీ సీఎంగా జగన్ నే గెలిపించాలని రాష్ట్ర ప్రజలను కోరారు. ఈ కార్యక్రమం చిన్నకొమెర్ల సర్పంచ్ జగదీష్ రెడ్డి, నాయకులు మహేశ్వరరెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, వినయ్ కుమార్ రెడ్డి, రామాంజనేయ యాదవ్, మండలంలో నివైసీపీ నాయకులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

నవ్వులు కురిపించని నువ్వులు

-వెంటాడిన తెగుళ్లు -తగ్గిన దిగుబడి -నిస్సహాయ స్థితిలో రైతులు

విశాలాంధ్ర-తొండూరు: ఆరుగాలం కష్టించే అన్నదాతకు ప్రకృతి వైపరీత్యాలు ఏదో రూపంలో వెంటాడుతూనే ఉన్నాయి. సాగు చేసిన పంట సక్రమంగా ఇళ్లు చేరుతుందన్న నమ్మకం రైతుల్లో సన్నగిల్లింది. చేతుల కష్టం మాత్రమే మిగులుతోంది. ఈ క్రమంలో ఈ దఫా నువ్వులపై అన్నదాతల ఆశలు అడియాశలయ్యాయి. తెగుళ్లు వెంటాడిన నేపథ్యంలో దిగుబడి కూడా గణనీయంగా తగ్గింది. ప్రతి ఏటా వేసవి సమయంలో ఉష్టమండలపు పంటగా నూగు సాగు చేయడం రైతులకు పరిపాటి. ఈ క్రమంలో పులివెందుల నియోజకవర్గ పరిధిలో రైతులు పంట వేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కృష్ణాజలాలు అందుబాటులో ఉన్న కారణంగా ఈ దఫా ముందస్తుగా నువ్వు సాగు చేశామన్నారు. పలు రకాల కంపెనీ విత్తనాలతో సాగు చేపట్టనట్లు తెలిపారు. సుమారు 5 నుంచి 7 తడుల నీరందించాల్సి ఉంది. 80 నుంచి 90రోజుల వ్యవధిలో నువ్వులు ఇళ్లు చేరుతాయన్నారు. పైరు మధ్యస్థితికి వచ్చేంత వరకు బాగా ఉందన్నారు. పంట చివరి దశలో బంక తెగులు, రసంపీల్చే పురుగు ఆశించాయన్నారు. సస్యరక్షణ చర్యలు చేపట్టిన తెగుళ్లు అదుపులోకి రాలేదన్నారు. అన్ని అనుకూలిస్తే ఎకరాకు 7 నుంచి 10క్వింటాళ్ల నువ్వులు వస్తాయన్నారు. తెగుళ్ల కారణంగా ప్రస్తుతం 2 నుంచి 3 క్వింటాళ్ల నువ్వలు మాత్రమే దక్కుతున్నట్లు వారు వెల్లడించారు. పంటకు వెచ్చించిన ఖర్చులు బేరీజు వేసుకుంటే ప్రస్తుతం చేతికందిన దిగుబడి ఏ మాత్రం గిట్టుబాటు కాలేదన్నారు. ప్రస్తుతం నువ్వుల ధర క్వింటా రూ.15వేలు పలుకుతున్నట్లు రైతులు వెల్లడించారు. ధర ఆశాజనకంగా ఉన్నప్పటికీ దిగుబడి పూర్తిస్థాయిలో లేనందున నష్టాలే వస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం స్పందించి నష్టపోయన నువ్వుల రైతుకు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకునేందుకు వెసులుబాటు కల్పించాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా ప్రభుత్వం చొరవ చూపాలని రైతులు కోరుతున్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థిగా రేనాటి రాఘవేంద్ర వర్మ.!

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే.. రాజంపేట నుండి పోటీకి సిద్ధం.! త్వరలోనే అధిష్టానం ప్రకటించనుందా.!

యువతలో మంచి పట్టున్న నాయకుడిగా గుర్తింపు -సామాజిక సేవలో దిట్ట -పైగా వివాదరహితుడు

విశాలాంధ్ర -రాజంపేట: పేద ప్రజల యువ నాయకుడిగా మంచి గుర్తింపు.. బలహీనవర్గాల ప్రజలతో పాటు యువతలో ప్రజలలో పట్టు... రాజంపేట నియోజకవర్గంతో దశాబ్దాల అనుబంధంతో 2019 మున్సిపల్ ఎన్నికల్లో 27వ వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి అధికార, ప్రతిపక్ష నేతలకు దీటుగా నిలబడి విజయం సాధించిన రేనాటి రాఘవేంద్ర వర్మ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే రాజంపేట నియోజకవర్గం నుండి పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఒకవైపు కౌన్సిలర్ గా ప్రజలకు అందుబాటులో ఉంటూనే మరోవైపు ప్రజా సేవకుడిగా... బలహీన వర్గాల వారికి, యువతకు ఆశాజ్యోతిగా... రాజంపేట నియోజకవర్గంలో మంచిపట్టున్న యువ నాయకుడు రేనాటి రాఘవేంద్ర వర్మ అని చెప్పడంలో సందేహం లేదు. చదువుకునే రోజుల్లోనే విద్యార్థి సంఘం నాయకుడుగా పనిచేసిన అనుభవంతో పాటు కాంగ్రెస్ పార్టీలో కూడా చురుకైన నాయకుడిగా పనిచేసిన గుర్తింపు ఉందని తెలుస్తోంది. ఇటువంటి నేపాధ్యంలో రానున్న 2024 ఎన్నికల్లో రాజంపేట నుండి పోటీ చేసేందుకు వ్యూహాత్మక అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. రెండు వర్గాలనే ప్రభావితం చేసే రాజంపేట నియోజకవర్గంలో ఈసారి జరిగే సార్వత్రిక ఎన్నికల బరిలో క్షత్రియ వర్గం కూడా పోటీ చేసేందుకు వ్యూహాత్మక అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే టిడిపి తరఫున పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు, జనసేన తరపున వెల్లటూరు శ్రీనివాసరాజు, కాంగ్రెస్ పార్టీ తరఫున రేనాటి రాఘవేంద్ర వర్మ టికెట్ రేసులో ఉన్నారు. రాజంపేట నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ తరఫున రేనాటి రాఘవేంద్ర వర్మ పోటీ చేస్తున్నట్లు ఆయన అనుచరులు పేర్కొన్నారు. ముఖ్యంగా రాజంపేట నియోజకవర్గంతో దశాబ్దాల అనుబంధం సామాన్య కుటుంబంలో జన్మించిన రాఘవేంద్ర వర్మ కు ప్రజాసేవ చేయాలన్నదే ఆయన లక్ష్యం. గతంలో కాంగ్రెస్ పార్టీ తరఫున గత కొన్ని సంవత్సరాలుగా పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడమే కాకుండా... సామాజికసేవా కార్యక్రమాల ద్వారా బలమైన నేతగా అధిష్టాన వర్గం వద్ద మంచి మార్కులు సాధించారని తెలుస్తోంది. యువ నాయకుడు గానే కాకుండా ... అనేక సామాజిక సేవ కార్యక్రమాల ద్వారా రాఘవేంద్ర వర్మ కు ప్రజలతో చెరగని బంధాన్ని ఏర్పరచుకున్నారు. ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ తనదైన శైలిలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీలో బలమైన అభ్యర్థిగా రేనాటి రాజంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరఫున టికెట్ ఆశిస్తున్న నేతలలో రేనాటి రాఘవేంద్ర వర్మ బలమైన అభ్యర్థి. క్షత్రియ వర్గానికి చెంది ఉండటంతో అన్ని సామాజికవర్గాలలోనూ విస్తృతమైన బంధుగణం ఉంది. 2012లో రాజంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగాను, 2014లో వైఎస్ఆర్సిపి అసెంబ్లీ యూత్ వింగ్ ఇన్చార్జిగా పనిచేయడంతో ప్రజల్లో మంచి గుర్తింపు ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా యువ నాయకుడిగా అన్ని కులాలతో, మతాలతో రేనాటికి గత 20 సంవత్సరాలకు పైగా మమేకమై ఉన్నారు. గ్రూపులకు అతీతంగా పార్టీలోని ప్రతి ఒక్క నాయకునితో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి.కరోనా సమయంలో అందించిన సేవలు ప్రజలలో ఆయనపై ఎంతో గౌరవం పెంచాయి. కులం, మతం, ప్రాంతం లేకుండా అందరినీ కలుపుకుపోయే వ్యక్తిగా రేనాటికి మంచి గుర్తింపు ఉన్నట్లు తెలుస్తోంది.రాజంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ సాంప్రదాయ ఓటుతో పాటు బలహీన వర్గాల ఓటు బ్యాంకు కలిస్తే విజయం నల్లేరుపై నడక కావడంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రేనాటి రాఘవేంద్ర వర్మ ను అభ్యర్థిగా దింపుతారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలోనే స్థానికుడు, వివాద రహితుడైన

-2లో

ఎమ్మెల్యే అభ్యర్థిగా రేనాటి రాఘవేంద్ర వర్మ.!

(మొదటి పేజీ తరువాయి) పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. రాజంపేట నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో వ్యక్తిగతంగా మంచిపట్టున్న ప్రముఖులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కౌన్సిలర్ గా, బలహీనవర్గాల నేతగా అందరివాడనే గుర్తింపు ఉన్న రేనాటి రాఘవేంద్ర వర్మ ను రాజంపేట నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్ రేసులో బలమైన అభ్యర్థిగా దూసుకుపోతున్నారు. టికెట్ ఆయనకే దక్కుతుందంటూ ఆయన అనుచరులు, బలహీన వర్గాల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

పార్టీ ఆదేశిస్తే రాజంపేట నుండి పోటీ చేస్తా..

రాజంపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం రానున్న 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆదేశిస్తే పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే క్రమశిక్షణ గల పార్టీ అనే నమ్మకం ప్రజల్లో ఉందన్నారు. అటువంటి పార్టీలో రానున్న ఎన్నికల్లో పోటీ చేయాలన్నదే నా లక్ష్యం అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృత సంబంధాలు ఉన్న తనకు పార్టీ నిర్ణయమే శిరోధార్యమన్నారు.

మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలి:ఎంఈఓ

విశాలాంధ్ర -చెన్నూరు : మహిళలు అన్ని రంగాలలో ఆర్థిక పురోభివృద్ధి సాధించాలని ఎంఈఓ-2 సునీత అన్నారు, శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక విద్యాశాఖ అధికారి కార్యాలయంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ-2 సునీత మాట్లాడుతూ, ఏ కుటుంబంలోనైనా మహిళ లేకుంటే ఆ కుటుంబ పురోగతి సాధించలేదని అలాగే కుటుంబంలోని తల్లిదండ్రులు తన కుమారుని చదివించినట్లు తన కుమార్తెను కూడా పెద్ద చదువులు చదివిస్తే నా కుటుంబానికి కాకుండా సమాజానికి కూడా ఎంతో ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల ప్రధమ ఉపాధ్యాయినీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మొల్లఅకాడమీ నెలకొల్పాలి

గోపవరానికి మొల్ల పేరు పెట్టాలి

విశాలాంధ్ర - బద్వేలు : వైఎస్ఆర్ జిల్లా కడపలో మహాకవయిత్రి మొల్లమాంబ పేరుతో, తెలుగుఅకాడమీని నెలకొల్పాలని మొల్ల సాహితీ జయంతి సమావేశం కోరుతూ, ఏకగ్రీవంగా తీర్మానించింది. మొల్ల సప్త శతాబ్ది జయంతి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు బద్వేల్ పెన్షనర్స్ భవనంలో శుక్రవారం సభ నిర్వహించారు. సభకు సాహితీ పీఠ వ్యవస్థాపక అధ్యక్షులు, భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు అధ్యక్షత వహించగా, ప్రధాన కార్యదర్శి జీవి మనోజ్ కుమార్ స్వాగత వచనాలు పలికారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మొల్లసాహితీ సేవా పురస్కార గ్రహీత, సంస్కృత ఉపన్యాసకురాలు డాక్టర్ పై నాగేంద్రమ్మ మాట్లాడుతూ, తెలుగు సాహిత్యంలో మొల్లధ్రువతార లాంటిది అన్నారు. ఆమె కవితాశక్తి చిరస్మరణీయమన్నారు. బద్వేల్ మాజీ ఎమ్మెల్యే పి ఎం కమలమ్మ మాట్లాడుతూ, మొల్లరామాయణం మల్లెల పరిమళ గుబాళింపు అన్నారు. తెలుగు జాతి పుణ్యఫలమైన మొల్ల మన ప్రాంత వాసి కావడం తెలుగు ప్రజల సంక్షేమం అదృష్టమన్నారు. గోపవరానికిమొల్లపేరు పెట్టడానికి, ఆమె పేరుతో కడపలో అకాడమీ ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానన్నారు. పులివెందులకు చెందిన డాక్టర్ వై.నాగేంద్రమ్మ కు మొల్లసాహితీ సేవా పురస్కారం క్రింద 5000 రూపాయల నగదు , మొల్ల జ్ఞాపిక ,పట్టు శాలువా అందజేశారు. ఈ కార్యక్రమంలో యోగివేమన యూనివర్సిటీ పాలకమండలి సభ్యులు కొండపల్లి చిన్న సుబ్బారావు, పెన్షనర్స్ సంఘ బద్వేల్ శాఖ అధ్యక్ష,కార్యదర్శులు డాక్టర్ మీనాక్షి రెడ్డి ,కత్తి బ్రహ్మయ్య, దంత వైద్యులుడాక్టర్ బి .కృష్ణ, నవ్యాంధ్ర రచయితల సంఘం విజయవాడ ప్రతినిధి చొప్ప రాఘవేంద్ర శేఖర్, బిసి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు ,మాజీ ఎమ్మెల్యే పి ఎం కమలమ్మను ఘనంగా సత్కరించారు.

ఎస్టీయు ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళాదినోత్సవం

మహిళాసాధికారితతోనే దేశాభివృద్ధి సాధ్యం: మాజీ ఎమ్మెల్యే కమలమ్మ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : మహిళలు అన్ని రంగాలలో రాణించినపుడే దేశాభివృద్ధి సాధ్యమని మాజీ శాసన సభ్యురాలు పి.యం.కమలమ్మ, కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.డి.విజయజ్యోతి పేర్కొన్నారు. ఎస్టీయు భవన్, పోరుమామిళ్ల నందు శుక్రవారం రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి, కోకన్వీనర్ ఆర్.రమణ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మహిళాదినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కమలమ్మ, విజయజ్యోతి మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారంలో ఎస్టీయు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. తల్లిగా, సోదరిగా, భార్యగా మహిళలు అందిస్తున్న సేవలు ఎనలేనివన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ నేటికీ సమాజంలో మహిళలు అణచివేతకు గురికావడం విచారించదగ్గ అంశమన్నారు. ఇప్పటికీ కొంతమంది మహిళలు రాజకీయాలలో వివక్షతకు గురవుతున్నారన్నారు. రాజకీయాలలో మహిళలు మరింత రాణించేలా ప్రభుత్వాలు చొరవచూపాలన్నారు. కాశినాయన ఎంఇవో ఓ.నిర్మల, ఐసిడిఎస్ సిడిపిఓ ఎన్.లక్ష్మి మాట్లాడుతూ,ఒకవైపు కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తూ, మరోవైపు తాము పనిచేసే ఉద్యోగాలలో మహిళలు చక్కగా రాణిస్తున్నారన్నారు.నవ సమాజం నిర్మితమవాలంటే మహిళలతోనే సాధ్యమన్నారు.నేటి పురుషాధిక్య సమాజంలో అన్ని రంగాలలో మహిళలు కూడా రాణించి తమ సత్తా ప్రపంచానికి చాటిచెప్పాలన్నారు. ప్రభుత్వాలు మహిళల కోసం కల్పిస్తున్న పలు సౌలభ్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు.ఉద్యోగులుగా మహిళలు చేస్తున్న సేవలు అనిర్వచనీయమన్నారు. మహిళాభ్యున్నతి కోసం ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాలలో మహిళల కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలన్నారు. ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి రమణారెడ్డి, రాష్ట్రకౌన్సిలర్లు సుబ్రమణ్యం, చంద్రహాసరెడ్డి మాట్లాడుతూ, ఎక్కడైతే మహిళలు గౌరవింపబడతారో అక్కడ సమాజం అభివృద్ధిపథంలో ముందుంటుందన్నారు.మహిళా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం,వారికి ప్రత్యేక సదుపాయాల కోసం ఎస్టీయు ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. పెండింగు సమస్యల పరిష్కారం కోసం జరిగే ఉద్యమాలలో మహిళా ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొన్నప్పుడే అవి విజయవంతమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులతో పాటు, కాశినాయన ఎంపిపి నల్లేరు పోలమ్మ, పోరుమామిళ్ల మాజీ జడ్పీటిసి డి.శారదమ్మ, ప్రభుత్వ వైద్యులు నాగలక్ష్మి,సబిత,కెజిబివి స్పెషల్ ఆఫీసర్లు శ్రీలత,రెడ్డిజ్యోతి, వివేకానం సేవాశ్రమం నిర్వాహకురాలు రామతులసి, వైష్ణవి స్కూల్ హెచ్ యం లావణ్య, బాలమ్మ సత్రం,ఆగ్నేసమ్మ ఆసరా ఫౌండేషన్ నిర్వాహకులు, ఉపాధ్యాయినులు,సీఆర్టీలు,గ్రామసచివాలయ ఉద్యోగులు, పంచాయితీ పారిశుధ్యకార్మికులందరినీ శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు నాయకులు కుళ్లాయప్ప, వెంకటరామయ్య, వెంకటరెడ్డి, సిద్దారెడ్డి, శ్రీనివాసులు, సుబ్బారెడ్డి, అబ్దుల్ ఉసేన్, వెంకటసుబ్బయ్య, ఆనంద్, భాష తదితరులు పాల్గొన్నారు.

శివనామ స్మరణాలతో మార్మోగిన నిత్యపూజ కోన

విశాలాంధ్ర-సిద్దవటం : పవిత్ర మహా శివరాత్రి పార్వదినాన హర హర మహాదేవ శంభోశంకర.. ఆపద మొక్కులవాడ నిత్యపూజయ్య.. నిజమైన దేవుడా నిత్యపూజయ్య అంటూ భక్తుల శివనామస్మరణాలతో నిత్యపూజకోన మార్మోగింది. ప్రతి ఏటా ట్రాఫిక్ సమస్యలు తలెత్తి భక్తులు ఇబ్బంది పడడంతో పోలీసులు ఈద్గా వద్ద నుంచి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. పోలీసులు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా అక్కడక్కడా ట్రాఫిక్ సమస్యలు తలెత్తి భక్తులు ఇబ్బంది పడ్డారు. మరికొందరు భక్తులు ఎండను సైతం లెక్కచే యకుండా కాలినడకన నడుచుకుంటూ వెళ్లి నిత్యపూజయ్యను దర్శించుకున్నారు. నిత్య పూజకోనలోని కొలను వద్ద జాలువారే జలపాతంలో భక్తులు పవిత్ర స్నానమాచరించి నిత్యపూజయ్యను దర్శించుకున్నారు. దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో దేవాదా యశాఖ పర్యవేక్షణలో ఉత్సవ ప్రత్యేక అధికారి జి. రాంప్రసాద్ రెడ్డి, ఛైర్మన్ కొండారెడ్డిల ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం జరిగింది. పండితులు ప్రదీప్ శర్మ, అర్చకులు సుబ్రమణ్యం శర్మలు గణపతి పూజ, పుణ్యాహవాచనం, కంకణధారణ, జీలకర్రబెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు, ఆశీర్వచనం వంటివి నిర్వహించి శివపార్వతులకు కళ్యాణోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. కళ్యాణోత్సవానికి చదివింపులు వచ్చాయి. ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డు ప్రసాద వేలంలో వేలంపాటలో కళ్యాణోత్సవ లడ్డును 70 వేలకు వేంపల్లికి చెందిన నందిమండలం మహేష్ బాబు దక్కించుకున్నారు. నిత్యపూజస్వామిని డిఆర్ఓ గంగాధర్ గౌడ్ దంపతులు దర్శించుకున్నారు. అదనపు సెబ్ ఎస్పీ వెంకట రాముడు పర్యవేక్షణలు డీఎస్పీలు రవికుమార్ ఆధ్వర్యంలో ఒంటిమిట్ట సిఐ పురుషోత్తం రాజు పర్యవేక్షణలో సీఐలు, సిద్దవటం, ఒంటిమిట్ట ఎస్సైలు పెద్ద ఓబన్న, మధుసూదన్, పోలీసులు బందోబస్తు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అడుగడుగునా దాతలు అన్నదాన కార్యక్రమాలు, మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు.

శివనామస్మరణాలతో మార్మోగిన శైవక్షేత్రాలు

మండలంలోని కడప-చెన్నై జాతీయ రహదారిలోని కనుములోపల్లి సమీపంలో ఉన్న నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా భక్తుల శివనామస్మరణాలతో మార్మోగింది. శివపార్వతుల కళ్యాణమహోత్సవాన్ని ఆలయ నిర్వాహకులు సోమా బాబు ఆధ్వర్యంలో అర్చకులు ఘనంగా నిర్వహించారు. రాత్రి లింగోద్భవ కాలంలో అష్టోత్తర మహాలింగేశ్వర స్వామికి లింగోద్భవ కాలంలో మహన్యాసపూర్వక రుద్రాభిషేకం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు సామా బాబు తెలిపారు. సిద్దవటం పెన్నానది ఒడ్డున వెలసిన ప్రాచీన మైన శ్రీశైలానికి దక్షిణ ద్వారమైన శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కపర్దీస్వర కొనలో..

సిద్దవటం మండలంలోని సిద్దవటం-బద్వేలు మార్గమధ్యంలో లంకమల అభయారణ్యంలో వెలసిన కపర్దీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, శివపార్వతుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు అతికారి క్రిష్ణ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం, పౌరాణిక నాటకం నిర్వహించారు.

జ్యోతి సిద్దవటేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి వేడుకలు

మండలంలోని జ్యోతి గ్రామంలో వెలసిన జ్యోతి సిద్దవటేశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి మహోత్సవాలు ఘనంగా జరిగాయి. మహోత్సవాల సందర్భంగా వైసీపీ నాయకులు జ్యోతి లక్ష్మిరెడ్డి, జ్యోతి శివ కుమార్ రెడ్డి, పిన్నపురెడ్డి రామమూర్తి రెడ్డి, మాదగాని సుబ్బరాయుడు, మేకపాటి వెంకట్రామి రెడ్డి, బి.లక్ష్మీరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా మండల వైసీపీ ఇంచార్జి మేడా మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చెక్క భజన, పండరి భజనలు నిర్వహించారు.

ప్రజలను వైసిపి మోసం చేసింది

టిడిపి సీనియర్ నాయకులు పల్లా రాము

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నవరత్నాల పేరుతో నమ్మించి, అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం నవ మోసాలు చేసిందని టిడిపి సీనియర్ నాయకులు పల్లా రాము పేర్కొన్నారు. నగరంలోని మారుతీ నగర్, రాజారెడ్డి వీధి, మృత్యుంజయ కుంట ప్రాంతాలలో శుక్రవారం విస్తృతంగా బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని కార్యకర్తలతో నిర్వహించి, కరపత్రాలను పంపిణీ చేసి, సూపర్ సిక్స్ పథకాల లబ్ధిని స్థానికులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 95 శాతం పైబడి అమలు చేశామని చెప్పడం కేవలం ప్రజలను మభ్యపెట్టడమే అన్నారు. మద్య నిషేధం ఏమైందని ప్రశ్నించారు. మద్యం ధరలు పెంచి, నాసిరకం మద్యాన్ని విక్రయించి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడడమేనా మద్యనిషేధం అంటే అని ఆయన నిలదీశారు. ఇంటి వద్దకే సన్న బియ్యం అంటూ ఆర్భాటాలు చేసిన వైసీపీ ప్రభుత్వం, రేషన్ బియ్యాన్ని మర ఆడించి, ఉన్న కాస్త కూర్పే పోషకాలను తొలగించి పంపిణీ చేస్తుందని ఆయన విరుచుకుపడ్డారు. రేషన్ బండి వీధి చివర ఉంటే, చెత్త బండి ఇంటి వద్దకే వస్తుందని, పన్నులపై ఉన్న శ్రద్ధ ఈ ప్రభుత్వానికి ప్రజా సంక్షేమంపై లేదని ఆరోపించారు. మరోమారు ఈ వైసీపీకి అధికారం ఇస్తే రాష్ట్రం సర్వనాశనమని, రామరాజ్యం చూడాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిందే అని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన అత్తిరాల శైవ క్షేత్రం

శ్రీశ్రీశ్రీ కామాక్షి త్రేతేశ్వర స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు -భారీగా అన్నదాన కార్యక్రమాలు

విశాలాంధ్ర -రాజంపేట: జిల్లాలో ప్రముఖ ప్రసిద్ధిగాంచిన శైవ క్షేత్రంగా పేరు పొందిన హత్యరాల శ్రీశ్రీశ్రీ కామాక్షి త్రేతేశ్వర స్వామి ఆలయం శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. రేపు జాము నుంచే జిల్లా వ్యాప్తంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకునేందుకు క్యూలైన్లో ఎగబడ్డారు. నలుమూలల నుండి వచ్చిన శివ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా ఆలయ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం ఆకలి తెచ్చేందుకు రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు, జనసేన నాయకులు మలిశెట్టి వెంకటరమణ, వెల్లటూరు శ్రీనివాసరాజు, నాయి బ్రాహ్మణుల సేవా సంఘం ఆధ్వర్యంలో భారీగా అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. వీరితోపాటు రాజంపేట పట్టణ 16 వ వార్డు ఇన్చార్జి చింతల హరీష్ కుమార్ ఆధ్వర్యంలో తన తండ్రి చింతల సుబ్బరాయుడు జ్ఞాపకార్థం భారీ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి భక్తులకు దాహార్తిని తీర్చారు. వీరితో పాటు మరికొందర మజ్జిగ ప్యాకెట్లు వంటివి భక్తులకు అందించారు. బ్రహ్మోత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ ఉత్సవాలలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

కేఓఆర్ఎం లో ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగరంలోని కే ఓ ర్ ఎం కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ లో ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఇండస్ట్రియలిస్ట్, ఎకనామిస్ట్ రాజకీయ నాయకురాలు రెడ్డప్పగారి మాధవి రెడ్డి , కాలేజీ కరెస్పాండంట్ లిఖిత రెడ్డి మరియు సెక్రటరీ కరెస్పాండంట్ కందుల గ్రూప్ అఫ్ ఇన్స్టిట్యూషన్స్ కందుల రాజేశ్వరమ్మ కాలేజీ లో చదువుతున్న డిప్లొమా , ఇంజనీరింగ్, ఎం బి ఏ మరియు ఎం టెక్ మహిళా విధ్యాతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మహిళలు ఇంటికే పరిమితం కాకుండా ఈ పోటీ ప్రపంచములో మగవారికి దీటుగా ఏరోస్పేస్, డిఫెన్సె, తయారీ, సేవ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మరియు ఇతర రంగాలలో తమ ఉత్తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారని తెలియజేస్తూ ముఖంగా ఈనాటి మహిళలు తమ శక్తి సామర్థ్యాలను పెంచుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేసారు. ఇందులో భాగంగా మహిళా విధ్యాతులు వివిధ సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొని తమ ఉత్తమ ప్రదర్శన ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ జి లావణ్య, ఉమెన్ డెవలప్మెంట్ సెల్ కోఆర్డినేటర్ హరిత, మహిళా ఉపాధ్యాయులు మరియు విధ్యాతులు పాల్గొనడం జరిగింది.

ఆకేపాటిని మెజార్టీతో గెలిపించండి: మున్సిపల్ చైర్మన్ పోలా

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట నియోజకవర్గం నుండి వైసీపీ తరఫున బరిలో నిలిచిన ఆకేపాటి అమర్నాథ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని రాజంపేట మున్సిపాలిటీ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి, కౌన్సిలర్స్ న్యామతుల్లా, ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ మునాఫ్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని ఉస్మాన్ నగర్ లో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేదల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేసిన ఘనత వైసిపికే దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో అమలా రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నరేష్, కృష్ణారావు, మిర్యాల సురేఖ తదితరులు పాల్గొన్నారు.

పొలతలలో ఉచిత హోమియో సేవలు

విశాలాంధ్ర - కమలాపురం : నియోజకవర్గం కేంద్ర పరిధిలోని. మహాశివ రాత్రి పండుగ పురస్కరించుకొని పోలతల పుణ్యక్షేత్రంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని హోమియోపతి వైద్యుడు షాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఏర్పాటు నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి విశిష్ట స్పందన లభించింది అన్ని రకాల రోగులకు హోమియోపతి మందులు ఉన్నాయని వైద్యుడు తెలిపారు.

ప్రజలు రైతులు సుభిక్షంగా ఉండాలి:టిడిపి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రజలు రైతులు సుభిక్షంగా ఉండాలని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని తెలుగుదేశంపార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు పంతగాని నరసింహప్రసాద్ గుండాల కోన నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. వేద పండితులచే ఆశీర్వాదం పొందారు. మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని శుక్రవారం ఉదయం పవిత్ర పుణ్యక్షేత్రమైన గుండాలకోన నీలకంఠేశ్వర స్వామిని దర్శించుకున్నారు. పంతగాని నరసింహ ప్రసాద్ వెంట టిడిపి నాయకులు బొక్కసం సునీల్, మండ్ల అమర్ నాథ్, హేమంత్ కుమార్ తదితరులు పాల్గొని గుండాలకోన నీలకంఠేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ

ప్రవాసాంధ్రుల సంక్షేమం కొరకు పని చేస్తుంది

ఏపీఎన్ఆర్టిఎస్ డైరెక్టర్ దోహా ఖతార్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఖతార్ అబూ ఉమర్ ప్రాంతంలో ఉన్న ఇండియాన్ చర్చ్ కాంప్లెక్స్ లోని తెలుగు చర్చ్ తెలుగు క్రిస్టియన్ ఫెలోషిప్ (టి సి ఎఫ్) లో ఏపీ ఎన్ ఆర్ టి ఎస్ డైరెక్టర్ బి. హెచ్ ఇలియాస్ కి చర్చ్ ఫాస్టర్ బుల్లబ్బాయి ఏపీ ఎన్ ఆర్ టి ఎస్ చేస్తున్న సర్వీస్ గురించి వివరించామని అవకాశం ఇచ్చారు. ఈ సందర్భంగా ఇలియాస్ మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న 29 రాష్ట్రాల్లో ఏ రాష్ట్రంలో ప్రవాసాంధ్రుల సంక్షేమం, వారి సమస్యలను పరిష్కరించేందుకు గౌరవ ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి గారి మార్గదర్శకత్వంలో అధ్యక్షులు మేడపాటి ఎస్ వెంకట్ గారి నేతృత్వంలో ఏపీ ఎన్ఆర్టిఎస్ అను నిత్యం పని చేస్తుందని. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారు దురదృష్టం కొద్దీ ఎవరైనా మరణిస్తే వారి భౌతికకాయాన్ని స్వరాష్ట్రం పంపినప్పుడు బాడీని విమానాశ్రయం నుంచి స్వగృహం వరకు ఏపీ ఎన్ ఆర్ టి ఎస్ ఉచిత అంబులెన్స్ ఏర్పాటు చేస్తుందని, మరణించిన పేద వారు ఉంటే గుర్తించి వారి కుటుంబానికి 50 వేలు ఎక్స్గ్రేషియా ద్వారా ఆర్థికంగా ఏపీఎన్ఆర్టిఎస్ ఆదుకుంటుంది ఇలా ఎన్నో సమస్యలకు పరిష్కార మార్గమే ఏపీఎన్ఆర్టిఎస్ ప్రవాసాంధ్రుల కొరకు ఇంత మంచి పనులు చేస్తున్న ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి కి మీ పార్థనలో పార్థించి మీ బ్లెస్సింగ్ ఇచ్చి మరో మారు ముఖ్యమంత్రి చేసుకోవాలని అభర్థన చేశారు. ఖతార్ ఏపీ ఎన్ఆర్టి ఎస్ కో ఆర్డినేటర్స్ శశికిరణ్, వర్జిల్ బాబు, రజని మూర్తి, మనీష్ రెడ్డి, లక్ష్మణ్, వసంతప్ప, వెంకట్రాం, ప్రజలకు పరిచయం చేసి వారు సేవలను గుర్తించి వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లి నాగేశ్వరావు, జయరాజు, లియో తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నియోజకవర్గ రథసారధిగా ముక్కా రూపానందరెడ్డి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గ రథసారథి గా ముక్కా రూపానందరెడ్డి వ్యూహాత్మకంగా పట్టు సాధించారు. తెలుగదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు ప్రధాన ప్రతిపక్షం నాయకులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అదేశాల మేరకు 127 రైల్వేకోడూరు ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం ఇంఛార్జి గా నియమిస్తూ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు మహాశివరాత్రి కానుకగా ఉత్తర్వులు జారీ చేశారు. ఓబులవారిపల్లి మండలంలోని ముక్కా రూపానందరెడ్డి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి హయాం నుంచి కాంగ్రెస్ పార్టీలో కీలక బాధ్యతలు చేపట్టి పనిచేశారు. వైఎస్ మరణం తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పనిచేశారు. తరువాత జరిగిన అనివార్య కారణాల వలన వైసిపి ని వీడి 18 జనవరి 2024 న గురువారం రోజున వందలాది వాహనాలలో విజయవాడ లోని టిడిపి కేంద్ర పార్టీ కార్యాలయానికి వెళ్లి చంద్రబాబునాయుడు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. చంద్రబాబునాయుడు టిడిపి కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రూపానందరెడ్డి కి నియోజకవర్గ ఇన్చార్జి గా కీలక బాధ్యతలు అప్పజెప్పడంతో నియోజకవర్గంలో రాజకీయాలు రసవత్తరంగా మారనున్నాయి. పార్టీకి పూర్వ వైభవం రానున్నది.

శివాలయంలో అజయ్ రెడ్డి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-సుండుపల్లి: మాచిరెడ్డి గారిపల్లి గ్రామపంచాయతీ రాగిమానుబిడికి శివాలయంలో శివరాత్రి సందర్భంగా రాజంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి ప్రత్యేక పూజ నిర్వహించారు వేద మంత్రాలు వేద పండితులతో. పూజలు చేపట్టారు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి గ్రామస్తుల ఆహ్వానం మేరకు హాజరైన అజయ్ రెడ్డికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శివ మాలాధారులు గ్రామస్తులు దండు పాల్గొన్నారు.

తాగునీటి పైపులైన్ లీకేజీ

విశాలాంధ్ర -కమలాపురం : మండలంలోని సి. గోపాలపురం గ్రామ సమీపంలోని ఎంపీపీ పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రం వద్ద తాగునీటి పైపులైన్ లీకేజీ.. కావడంతో గ్రామం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాల వద్ద పైప్‌లైన్ లీకేజీతో బురదమయం.. పట్టించుకోని పాలకులు. అధికారులు. పైప్‌లైన్ లీకేజీ మరమ్మతులు పూర్తి చేయాలని వారు స్థానిక అధికారులు కోరుతున్నారు. విద్యార్థులకు అసౌకర్యంతో పాటు అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉందని పైపులైన్ లీకేజీకి మరమ్మత్తులు చేయాలని తల్లిదండ్రుల విజ్ఞప్తి. చేశారు.

ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర-కమలాపురం : నగర పంచాయతీలో జై వాసవి కమలాపురం గ్రేటర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు, నిర్వహిం చారు. శ్రీ వాసవి కన్యకా పరమ దేవస్థానంలో మహిళలు గ్రేటర్ వాసవి క్లబ్ సభ్యులు ఆధ్వర్యంలో ఘనం గా మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సభ్యురాలు మాట్లాడుతూ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

అసమానతలు లేని సమ సమాజానికై ఉద్యమిద్దాం

ఘనంగా 114వ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-కడప రూరల్ : స్త్రీలకు సమాన హక్కులకై సమర శంఖం పూరించిన రోజు, దోపిడీ పీడనలేని సమ సమాజాన్ని నిర్మించేందుకు నడుము కట్టిన రోజు 114వ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవమని సిపిఐ కడప నగర కార్యవర్గ సభ్యురాలు, ఏపీ మహిళా సమాఖ్య నగర కార్యదర్శి వడ్ల భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నగరంలోని 11వ డివిజన్ మృత్యుంజయ కుంట లో సిపిఐ నాయకురాలు వడ్ల భాగ్యలక్ష్మి నేతృత్వం లో కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతు జర్మన్ విప్లవకారుని రోసా లక్సెంబర్క్ ఆనాటి జార్ చక్రవర్తి నియంతృత్వానికి వ్యతిరేకంగా, మహిళల దుస్థితికి నిరసనగా అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించి రాజకీయ చైతన్యం కల్పించి మహిళలకు ఒక ప్రత్యేకమైన రోజు అవసరమంటూ నేటి అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పాటులో కీలక పాత్ర పోషించిందన్నారు. చట్టసభల్లో 33% మహిళల రిజర్వేషన్లకు పదేళ్లుగా మోడీ ప్రభుత్వం దాటవేస్తూ కాలం గడుపుతోందని విమర్శించారు. ప్రతి రాష్ట్రంలోనూ మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరుగుతూనే ఉన్నాయన్నారు. బిజెపి డబుల్ ఇంజన్ మణిపూర్ వీధిల్లో మానభంగాలు చేస్తూ నగ్నంగా ఊరేగింపులు చేస్తుండటం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యమ్మ, వరలక్ష్మి, సుబ్బమ్మ, ఉమాదేవి, ప్రమీల, మనెమ్మ, దేవరాణి, జయలక్ష్మి, రాజేశ్వరి, మల్లిక, లలిత, సునీత, గంగమ్మ, కళ్యాణి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజలను,వాలెంటీర్లను మభ్యపెడుతున్న సీఎం

టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రభుత్వ వ్యతిరేకత స్పష్టంగా కనపడుతుంటే ప్రజలను వాలెంటరీస్ ద్వారా వైసీపీ ప్రభుత్వం మభ్యపెట్టుతున్నారని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వాలెంటరీస్ ప్రజల యింటి దగ్గరకు పోయి వైసీపీ కి ఓటు వేస్తేనే పథకాలు వస్తాయని చెప్పిస్తున్నారని ప్రజలు నమ్మవద్దని అన్నారు.తెలుగుదేశం ప్రభుత్వం అధికారము లోకి వస్తానే సూపర్ సిక్స్ పథకాలు ప్రతి ఇంటికి అందజేస్తామన్నారు. ఈ ప్రభుత్వం పరిపాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో రివర్స్ అయ్యిందని మళ్ళీ సీఎం చంద్రబాబు నాయుడు అయితేనే రాష్ట్రం ముందుకు పోతుందని, ప్రజలు భౌష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని, బిసి డిక్లరేషన్ జరుగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మైనారిటీ నాయకులు రూపన గుడి హుస్సేన్, ప్రొద్దుటూరు నజిర్ పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ కామాక్షి

త్రేతేశ్వరస్వామి వారిని దర్శించుకున్న చమర్తి

అన్నదానం ప్రారంభించిన చమర్తి జగన్ మోహన్ రాజు

విశాలాంధ్ర -రాజంపేట : మహా శివరాత్రి పురస్కరించుకొని శుక్రవారం పవిత్ర పుణ్యక్షేత్రం హత్యరాల శ్రీశ్రీశ్రీ కామాక్షి త్రేతేశ్వరస్వామి మరియు ఊటుకూరు శివాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్న తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు.వేద పండితుల ఆశీర్వచనం అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఘనంగా సత్కరించారు.భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి భక్తులకు స్వయంగా వడ్డించారు.అంతకుముందు ఊటుకూరు శివాలయం నుండి శివరాత్రి పురస్కరించుకొని నిర్వహించిన కోలాటాన్ని తిలకించిన ఆయన వారికి బహుమతులు ప్రదానోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల అధ్యక్షులు కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు,మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రాజు, ఊటుకూరు చంగల్ రాయుడు, పెంచల్ రాజు,రవీందర్ రెడ్డి, వేల్పుల బాలా,సాంబార్ లక్ష్మీనారాయణ,జగదాభి లక్ష్మీనారాయణ రాజు,దేవరాజు వేణుగోపాలరాజు, లక్ష్మీపతి రాజు,రిటైర్డ్ ఏ.ఎస్.ఐ శ్రీనివాసరాజు, మండల సీనియర్ నాయకులు జీ.వి సుబ్బరాజు, సీనియర్ నాయకులు కోటయ్య నాయుడు,శేషారెడ్డి యువ నాయకులు నాగేంద్ర, సూర్యనారాయణ రాజు, హరికృష్ణ పాల్గొన్నారు.

మహిళా సాధికారత కాంగ్రెస్‌తోనే సాధ్యం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: మహిళా సాధికారత కాంగ్రెస్‌తోనే సాధ్యమని పీసీసీ మీడియా చైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి అన్నారు. వేంపల్లె కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొంత మంది మహిళలను ఘనంగా సన్మానించారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ మొదటి నుంచి మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీత వేస్తోందన్నారు. అనిబిసెంటు, సరోజినినాయుడు, ఇందిరాగాంధీ, సోనియాగాంధీలు పార్టీలో అత్యున్నతమైన ఏఐసిసి అధ్యక్ష పదవులు నిర్వహించారన్నారు. ప్రతిభాపాటిల్ రాష్ట్రపతిగా ఇందిరాగాంధీ ప్రధాన మంత్రిగా, మీరాకుమారి లోక్‌సభ స్పీకరుగా ఉన్నత పదవులు అలంకరించారన్నారు. మహిళల రాజకీయ, ఆర్థిక, సామాజిక సాధికారత కోసం కాంగ్రెస్ ఎంతో కృషి చేస్తోందన్నారు. కాంగ్రెస్ హయాంలో మహిళలకు అన్ని రంగాలల్లో సముచితస్థానం కల్పించామని, ఈ దఫా ఎన్నికల్లో మహిళల ఆధ్వర్యంలో మెరుగైన ఫలితాలు సాదిస్దామని, అనంతరం దేశంలోనూ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారం చేపడుతుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు.

మహిళల ఉత్సాహం ఒక్కరోజుతో ఆగిపోకూడదు

విశాలాంధ్ర-పులివెందుల: మహిళల ఉత్సాహం ఒక్కరోజుతో ఆగిపోకూడదని ప్రిన్సిపల్ శ్రీనివా సులు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలలో భాగంగా గురువారం పులివెం దుల పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం, నెహ్రూ యువ కేంద్రం,స్నేహిత అమృత హస్తం సేవా సమితి ల సంయుక్త ఆధ్వర్యంలో కళాశాల ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మహిళల ఉత్సాహం ఒక్కరోజుతో ఆగిపోకూడదు, ఉన్నంతలో మనం ఆనందంగా ఉండాలని చెబుతూ మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. మహిళా న్యాయవాది శశిరేఖ మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం న్యాయ పోరాటం చేసిన వీరవనితల గురించి వివరించి, వారిని స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడుచుకోవాలని తెలిపారు. మహిళా న్యాయవాది శివకాంతి మాట్లాడుతూ కుటుంబ బాధ్యతల్లో మహిళలది కీలకమైన పాత్ర ఎంతో ఉందని, ఎన్ని సమస్యలు, ఒడిదుడుకులు ఎదురైనా సహనంతో ఓర్పుతో దేన్నైనా సాధించుకోవాలన్నారు. ఎన్.ఆర్.ఐ శివజ్యోతి అమెరికా వంటి ధనిక దేశాల్లో మహిళలకు ఉన్న హక్కులు, చట్టాలు గురించి వివరించారు. వైస్ ప్రిన్సిపల్ ఎల్.సుధీర మాట్లాడుతూ ప్రస్తుతం సెల్ ఫోన్ వాడడం పట్ల అవగాహన కల్గిఉండాలని, ఏది ఎంత అవసరమో తెలుసుకొని ప్రవర్తించాలన్నారు. మహిళా సాధికారత విభాగపు సమన్వయకర్త డా.కె.విజయలక్ష్మి మాట్లాడుతూ స్త్రీ ని ప్రకృతితో పోల్చుతూ,స్త్రీ గొప్పదనాన్ని, విధులను వచన కవితలతో వినిపించారు. తదుపరి ఉపన్యాసం మరియు వివిధ ఆటల పోటీలలో గెలిచిన మహిళా విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. విద్యార్థినులు వేసిన పోస్టర్ల ప్రదర్శన ఆకట్టుకున్నది. స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.ఎస్.సుగుణమ్మ, డా.యు.శ్రీనీత, డా.పి.రాధిక,హేమవతి,రెడ్డెమ్మ,వాణి,లిఖిత,గంగిరెడ్డి, ఓబులపతి, శ్రీనివాసులు ,అధ్యాప కేతర సిబ్బంది, సేవాసమితి సభ్యులు రాఘవేంద్ర రెడ్డి, విద్యార్థినులు పాల్గొన్నారు.

మైదుకూరు భీమేశ్వర స్వామి ని దర్శించుకున్న ఎమ్మెల్యే రఘురాం రెడ్డి

విశాలాంధ్ర - మైదుకూరు : లక్ష్మీ మాధవరాయ యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న మైదుకూరులోని భీమేశ్వర స్వామి దేవాలయంలో నీ శివరాత్రి ఉత్సవాలకు మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామి రెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ చైర్మన్ భూమిరెడ్డి సుబ్బరాయుడు మరియు మాదరాయయ స్వామి యూత్ సభ్యులు ఘన స్వాగతం పలికి పూజలు జరిపించారు.ఈ కార్యక్రమంలో భూమిరెడ్డి సుబ్బరాయుడు, కమిటీ సభ్యులు,ఏలిశెట్టి ప్రసాద్, శ్రీమన్నారాయణ రెడ్డి, కేపీ లింగన్న, బిన్ కిట్టు, కుశెట్టి రాయుడు, జిటి శ్రీధర్, సుధాకర్ రెడ్డి,బండి రాజా, మాధవరాయ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

వైకాపా నాయకునికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని డిరసవంచ పంచాయతీలోని పెద్దిరాజు పల్లె గ్రామానికి చెందిన సీనియర్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజివేముల సుబ్బారెడ్డి ఉదయం గుండెపోటుతో మరణించడంతో సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఆయనకు గ్రామంలో నివాళులు అర్పించారు. సుబ్బారెడ్డి వైకాపా కోసం ఎంతో కృషి చేశారని, ఈరోజు ఆయన మన మధ్య లేకపోవడం బాధాకరంగా ఉందని ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రామగోవిందారెడ్డి, ఎంపీపీ వీరనారాయణరెడ్డి, సహకార పరపతి సంఘం చైర్మెన్ నేలటూరు సుబ్బారెడ్డి, మోహన్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, రామగురివిరెడ్డి, మన్యంశంకర్‌రెడ్డి, రాజానాయుడు, బిజివేముల సుబ్బారెడ్డి, బెరి రమణారెడ్డి తదితరులు నివాళులు అర్పించారు.

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: రేకులకుంట పంచాయ తీలో వెలిసిన నీళ్ల శిలా పుణ్యక్షేత్రంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల ఉపాధ్యక్షులు కూనపూలి సుభాషిణి భర్త, మండల కన్వీనర్ కూనపూలి రాజానాయుడు మరియు వైకాపా సీనియర్ నాయకులు మస్తాన్‌లు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రుచికరమైన భోజనాన్ని అందించిన వారిని భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు వేలాది సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, బసిరెడ్డి, వైకాపా గ్రామ పంచాయతీ నాయకులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటాడిని శివాలయాలు

విశాలాంధ్ర-గాలివీడు: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం శివాలయాలు శివ నామస్మరణతో మార్మోగాయి. తెల్లవారుజామునుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. ముఖ్యంగా మండలంలోని గండిమడుగు శ్రీ ఉమామహేశ్వర స్వామి,ఎగువ గొట్టివీడు శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయాల్లో స్వామివారి లింగమూర్తులకు ప్రత్యేక అలంకరణలు,అభిషేకాలు, పూజలు కొన సాగాయి.భక్తులు ఉపవాస దీక్ష చేపట్టారు.అలాగే మండలంలోని తూము కుంట, అరవీడు,నూలివీడు నక్కలవాండ్లపల్లి పలు గ్రామాల శివాలయాల్లో స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం కనులపండువగా సాగింది. రాత్రంతా భక్తిశ్రద్ధలతో శివ జాగరణ చేశారు.భక్తి పాటలు,గాన కచేరీలు చేపట్టారు. పలు ఆలయాల్లో సాంస్కృతిక ప్రదర్శనలిచ్చారు. శివాల యాలకు వచ్చిన భక్తులకు అన్నప్రసాధాల కేంద్రాలను విరివిగా ఏర్పాటు చేశారు.ఎలాంటి అసౌకర్యం కలగకుండా యంత్రాంగం తగిన చర్యలు తీసుకున్నారు.

మజ్జిగ పంపిణీ చేసిన యువత

విశాలాంధ్ర-సిద్దవటం : మహాశివరాత్రి సందర్భంగా భాకరాపేట యువత ఆధ్వర్యంలో శైవ క్షేత్రాలు సందర్శించు భక్తులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రదీప్, వంశీ, మురళి మోహన్ రెడ్డి, పవన్ నాయుడు లు సిద్ధవటం బాకరాపేట ప్రధాన రహదారిలో గల జీవని వృద్ధాశ్రమం ఎదురుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యనిర్వాహకులు మాట్లాడుతూ 15 వేల మంది భక్తులకు మజ్జిగ ఇచ్చి వారి దాహార్తిని తీర్చమని తెలియజేశారు.

ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో
అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-కడప రూరల్ : జిల్లా సదస్సు మహిళల అణిచివేతను ప్రతిఘటిస్తూ స్వేచ్ఛ స్వాతంత్రాలు సమానత్వ సాధన దిశగా శ్రమకు తగిన వేతనము నిర్ణీత పని గంటలకు శ్రామిక మహిళలు సాధించిన శ్రామిక ఉద్యమాల పోరాటాల ఫలితమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని ఏపీ మహిళా సమాఖ్య జాతీయ కౌన్సిల్ సభ్యురాలు సి.బషీరున్నిసా అన్నారు. అంతర్జాతీయ మహిళా ఉద్యమ సారథి క్లారా జెట్కిన్‌ని అన్నారు. మహిళా దినోత్సవ సందర్భంగా శుక్రవారం జామియాతు సాలె హార్ మద్రాసాలో ఈ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సును ఉద్దేశించి బషీరున్నిసా మాట్లాడుతూ విద్యాబుద్ధుల వలన మహిళ ముందుకు పోగలదని సనాతన ధర్మములో లాగా మహిళ వంటింటి కుందేలు లాగా కాకుండా ఆకాశంలో ప్రయాణించేందుకు కూడా సిద్ధమైంది. ఉద్యమాల ఫలితమే స్త్రీలలో ధైర్యము వస్తుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల రక్షణలో పూర్తిగా విఫలమయ్యాయి అని దుయ్యబట్టారు. మహిళలు మానసిక ధైర్యంతో ఉన్నప్పుడే అన్నింటిని ఎదుర్కోగలరు అని అన్నారు. ఈ కార్యక్రమములో అధిక సంఖ్యలో మహిళలు, విద్యార్థులు, మహిళా నాయకురాలు విజయ, కొండమ్మ, పద్మ, వనజాక్షి మొదలగు మహిళలు పాల్గొన్నారు.

ట్రాఫిక్ జ్యామ్ లేకుండా చర్యలు: అదనపు సబ్ ఎస్పీ

విశాలాంధ్ర-సిద్దవటం : నిత్యపూజ కొనలో ట్రాఫిక్ జ్యామ్ లేకుండా చర్యలు చేపట్టినట్లు అదనపు సెబ్ ఎస్పీ వెంకట రాముడు తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటం పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ నిత్యపూజ కొనలో జరుగుతున్న మహా శివరాత్రి మహోత్సవాల్లో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేశామన్నారు. నిత్యపూజ కోనకు వెళ్లే భక్తుల ద్విచక్ర వాహనాలు అనుమతించామని ద్విచక్ర వాహనాలకు పార్కింగ్ ఏర్పాటు చేశామన్నారు. ఈద్గా వద్ద నుంచి పంచలింగాల వరకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా మొబైల్ పార్టీలు ఏర్పాటు చేశామని, పంచలింగాల వద్ద నుంచి నిత్యపూజ స్వామి ఆలయం వరకు ఫుట్ పాత్ పెట్రోలింగ్ ఏర్పాటు చేశామన్నారు. భక్తుల విలువైన వస్తువులు దొంగల బారిన పడకుండా చర్యలు చేపట్టామన్నారు. నిత్యపూజ స్వామి ఊరేగింపుకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే విజయమ్మను పరామర్శించిన రెడ్డయ్య

విశాలాంధ్ర-అట్లూరు : తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యులు విజయమ్మకు స్వల్ప చెయి ఫ్యాక్చర్ అయ్యి హైదరాబాదులోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది స్వగ్రామం బద్వేల్ లోని స్వగృహం కు వచ్చారు. విషయం తెలుసుకున్న అట్లూరు మండల నాయకుడు పోతిరెడ్డి రెడ్డయ్య మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అమర్నాథరెడ్డి, బద్వేల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి రుషికేశ్‌లు శుక్రవారం వారి స్వగృహంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ను పరామర్శించి ఆరోగ్య విషయమై కుటుంబ సభ్యులతో రెడ్డయ్య తోటి బృందం ఆకాంక్షించారు. మాజీ ఎమ్మెల్యే విజయమ్మ త్వరగా కోవాలని శ్రీ అవధూత అబ్బిరెడ్డి స్వామిని , కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు రెడ్డయ్య తెలిపారు. మంచి మనిషి విజయమ్మ అని సంపూర్ణ ఆరోగ్యవంతంగా కోలుకొని బద్వేల్ నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు వారి సేవలు అందించాలని రెడ్డయ్య ఆకాంక్షించారు. అనంతరం మహిళా దినోత్సవ శుభాకాంక్షలు మరియు శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. పోతిరెడ్డి రెడ్డ య్య వెంట కొల్లు వెంకటసుబ్బారెడ్డి, ఉపతి సుబ్బారెడ్డి, పొత్తపి నరసింహ, కాసల టైలర్ ఐవారయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్ వైద్యశిబిరం ప్రారంభం

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె లో శుక్రవారం ఏర్పాటు చేసిన ఆయుష్ వైద్యశిబిరాన్ని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి ప్రారంభించారు.మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని భక్తులు ఒడదెబ్బకు లోను కాకుండా ఉండేందుకు ప్రభుత్వం వేంపల్లి పాత ఎటలోని భవాని నీలకంటేస్వర దేవస్థానంలో శిబిరం ఏర్పాటు చేశాు. భక్తులకు హెూమియోపతి గులికెలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో డా.వైద్యనాధన్, ఇందిరా, కల్పన, అమర్, ఉత్తన్న, నరసింహారెడ్డి, ధృవ కుమార్ రెడ్డి, రామకృష్ణ, సుబ్రమణ్యం,వెంకటేష్, సుబ్బరాయుడు, రాజు, వినయ్, బద్రి తదితరులు పాల్గొన్నారు

శివనామస్మరణలతో మార్మోగిన శివాలయాలు

వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం -కిటకిటలాడిన శివాలయాలు

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వేద పండితులు,మంత్రోచ్చారణలు.మంగళ వాయిద్యాల నడుమ..భక్తులు శివనామ స్వరణల మధ్య మండల పరిధిలోని వివిధ శివాలయాలలో కన్నులవిందుగా,రమణీయంగా శివపార్వతుల కళ్యాణోత్సవాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. పవిత్ర మాఘమాసంలో వచ్చిన మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రమైన సుండుపల్లెలోని విరూపాక్ష ఆలయం,తిమ్మాసముద్రం చంద్రమౌళీశ్వరస్వామి,చింతలయ్యగారిపల్లె సిద్దేశ్వర స్వామి,అగ్రహారం సిద్దేశ్వర స్వామి,కురవపల్లె మల్లిఖార్జున స్వామి,రాగిమానుదిబ్బిడి శంకర నాధస్వామి,భైరగుట్ట భైరవేశ్వర స్వామి,గుట్టకాడ బలిజపల్లె శివాలయాలలో ఉదయం నుండి సుప్రభాతం,గణపతి పూజ, ధ్వజారోహణం,కార్యక్రమాలతో పాటు శివపార్వతి అమ్మవార్లకు అభిషేక ప్రతేక పూజలు సుండుపల్లె శివాలయంలో సుబ్రహ్మణ్యం శాస్త్రి వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయాలలో ఏర్పాటు చేసిన కల్యాణ వేదికలపై ప్రత్యేకంగా అలంకరించి కల్యాణానికి సిద్ధం చేసిన శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను ఆశీనులను చేసి వేద పండితులు,అర్చకుల స్వామి కల్యాణ తంతు పూర్తి చేశారు.ఈ సందర్భంగా భక్తులు శివ నమస్మరణలతో ఆలయాలు మారుమ్రోగాయి. మండలంలోని ఆలయాలన్ని భక్తులతో కిటకిటలాడాయి. కల్యాణ విందులు:శివపార్వతుల కల్యాణం అనంతరం ఆలయాలలో భక్తులకు దాతలు కల్యాణ విందులు ఏర్పాటు చేశారు.సుండుపల్లెలో శాశ్వత కళ్యాణ దాతలు భాస్కర్ దంపతులు,పాపరాజు దంపతులు తిమ్మ సముద్రం, చంద్రమౌళీశ్వర స్వామి,కళ్యాణం చెన్నంశెట్టి వెంకటరమణ దంపతులు, పట్టు వస్త్రులు సమర్పించారు,అలాగే అన్నదానం ఏర్పాటు చేశారు. గుట్టకాడ బలిజపల్లెలో, వివిధ గ్రామాలలో దాతలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వార్ల ఊరేగిం పు గ్రామోత్సవాన్ని మండలంలోని పురవీధులలో ఘనంగా నిర్వహించారు.

శివనామస్మరణంతో మర్మోగిన శివాలయాలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా శుక్రవారం శివాలయాలు శివనామస్మరణంతో మార్మోగాయి. శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని వేకువ జామున నుంచి శివుడి దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. శివరాత్రి వేడుకలు నిర్వహించేందుకు ఆయా ఆలయాల నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శివరాత్రి రోజున శివుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అలాగే రాత్రికి జాగారం చేయనున్నట్లు భక్తులు తెలిపారు. ఈ వేడుకలను పురస్కరించుకుని కనంపల్లి సమీపంలోని నామాలగుండు సిద్ధలింగేశ్వరస్వామి ఆలయం, అలాగే మండల పరిధిలోని మోట్నూతలపల్లి సమీపంలోని కోనగవేశ్వరాలయం, లింగాల సమీపంలోని వనంబావి శివాలయం, వేంపల్లె పాపాఘ్ని నది చెంతన ఉన్న గవి మల్లేశ్వరాలయం, చక్రాయపేట మండలంలోని గండిక్షేత్రంలోని శివాలయం, వేముల మండలం నల్లచెరువుపల్లి సమీపంలోని మోహన గిరిపై వెలసిన భైరవక్షేత్రం, సింహాద్రిపురం మండలం రావులకొలను పంచాయతీ పరిధిలోని భానుకోట సోమేశ్వరాలయం, తొండూరు మండలం ఊడవగండ్ల పంచాయతీ పరిధిలోని కన్యకలచెలిమి తదితర ఆలయాలల్లో భక్తులు కోలాహలం కనిపించింది. అన్ని చోట్లా భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అదే విధంగా భక్తుల కాలక్షేపం కోసం రాత్రికి రంగస్థల నాటక ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు ఆయా ఆలయాల నిర్వాహకులు వెల్లడించారు. అభిషేకాలు, ప్రత్యేక పూజలు, జాగారం చేయడం వల్ల సకల దోషాలు తొలగి మోక్షం ప్రాప్తిస్తుందని భక్తుల నమ్మకం. సకల శుభాలు కలగాలని ఆశిద్దాం.

శివ భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం

సేవా కార్యక్రమంలో అతికారి ఫ్యామిలీ

విశాలాంధ్ర-సిద్దవటం : శివరాత్రి పండుగ పర్వదినాన శివ దర్శనానికి నిత్య పూజేశ్వర్ల కోనకు వెళ్లే భక్తులకు 6 వేల టన్నుల మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగింది. రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అతికారి కృష్ణ ఆధ్వర్యంలో శివ భక్తులకు మజ్జిగ వితరణ, సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయి. జనసేన పార్టీ కార్యకర్తలు, స్వచ్ఛందంగా పాల్గొని శివ భక్తులకు అందిస్తున్నారు. జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు పవన్ కళ్యాణ్ ఆశయాలతో సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ హై స్కూల్ కమిటీ చైర్మన్ మునిస్వామి మాట్లాడుతూ శివరాత్రి పండుగ సందర్భంగా రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కృష్ణ ఆధ్వర్యంలో వారి తల్లిదండ్రులు కీర్తిశేషులు అతి కారి వెంకటసుబ్బయ్య ధర్మపతి రోశమ్మ జ్ఞాపకార్థం నాలుగు సంవత్సరాలుగా శివ భక్తులకు యువ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జనసేన పార్టీ కార్యకర్తలు, స్వచ్ఛందంగా పాల్గొని శివ భక్తులకు మజ్జిగ అందిస్తున్నారని తెలియజేశారు.

హసనాపురం శివాలయంలో ఎమ్మెల్యే పూజలు

విశాలాంధ్ర-రామాపురం : మండలం హసనపురంలోని శివాలయంలో కుటుంబ సభ్యులతో కలసి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రుద్రాభిషేకం లో పాల్గొన్నారు. తొలుత ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి దంపతులకు ఆలయ వేదపండితులు స్వాగతం పలికి ఆయన చేత పూజలు గావింప చేసి, తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ సర్వాంతర్యామి పరమశివుడన్నారు. మహా శివరాత్రి నాడు పాటించే జాగరణ నిరంతర చైత న్యానికి, పరిసరాల పట్ల జాగురూతకు సంకేతమన్నారు. మహా శివుని కృపవల్ల ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సుదీప్ రెడ్డి, పప్పిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,పప్పిరెడ్డి చలమా రెడ్డి,సర్పంచ్ ఆంజనేయులు, మాజీ ఎంపిటిసి రమణ, హరినాథ రెడ్డి, ఆంజనేయ రెడ్డి, అమర, కో ఆప్షన్ హాజీమ్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

నిత్యపూజ కొనలో ప్లాస్టిక్ వ్యర్థాలు
పడేయకుండా చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర-సిద్దవటం : నిత్యపూజ కొనలో ప్లాస్టిక్ వ్యర్థాలు పడేయకుండా చర్యలు చేపట్టాలని సిద్దవటం రేంజర్ కళావతి సిబ్బందికి సూచించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రేంజర్ నిత్యపూజ స్వామి కోనకు వెళ్లే మార్గంలో ఆశ్రమం వద్ద ఏర్పాటు చేసిన అటవీశాఖ తనిఖీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి శివరాత్రి సందర్భంగా ఎర్రచందన స్మగ్లింగ్, వన్యప్రాణులకు మరియు అటవీ ప్రాంతానికి హాని కలి గించే ఆయుధాలు లేదా మంటలు పుట్టించు వస్తువులను అగ్గిపెట్టెలను ప్రతి వాహనం నందు క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించారు. అన్నదానం జరుగు ప్రదేశం నందు ప్లాస్టిక్ వ్యర్థాలు మరియు పేపర్ ప్లేట్లు ఇతర వ్యర్థాలు అన్నిటిని విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా డస్ట్ బిన్ లను ఏర్పాటు చేసుకోవాలని అన్నదానం చేసే దాతలకు సూచించారు. అటవీశాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తతో ఉండాలని రేంజర్ ఆదేశించారు.

కన్నుల పండువలా శివపార్వతుల కల్యాణం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ ప్రాంత శివాలయాల్లో ప్రత్యేకపూజలు జరిగాయి. స్థానిక కడప రోడ్డులోని మహేశ్వరనగర్‌లో శ్రీ ఉమా మహేశ్వర ఆలయంలో కొలువుదీరిన శివపార్వతుల కల్యాణం శుక్రవారం కన్నుల పండువలా జరిగింది. ఉదయం రుద్రాభిషేకం, అమ్మవారికి గోక్షీరాభిషేకం, ప్రత్యేక అలంకరణ, సహస్రనామ పూజ, అనంతరం భక్తుల దర్శనాలు ప్రారంభం అయ్యాయి. ఈ వేడుకలో పాల్గొన్న భక్తులకు బంగారు వర్ణంతో కూడిన వెండి మారేడుదళాలను పంపిణీ చేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని శ్రీరుద్ర ట్రావెల్స్ నిర్వాహకులు నవీన రెడ్డి, కార్తీక్‌రెడ్డి సౌజన్యంతో ఏర్పాటు చేశారు. సాయంత్రం గ్రామోత్సవం అంగరంగవైభవంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన కోలాట నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. రాత్రి తైలాభిషేకం పూజలు జరిగాయి. అర్ధరాత్రి 12 గంటలకు సామూహిక లింగోద్భవ అభిషేకం జరిగింది. పూజాది కార్యక్రమాలు అయ్యలూరు కిరణ్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో జరిగాయి.

పెద్ద గొడుగు స్వామి నూతన ఆలయ ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-గాలివీడు: పెద్ద గొడుగు స్వామి నూతన ఆలయ ప్రారంభోత్సవం భక్తిశ్రద్ధల మధ్య గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని తూము కుంట గ్రామం చిగురు వనం(శివమాలి)లో శుక్రవారం మహాశివరాత్రి పర్వ దినాన పెద్ద గొడుగు స్వామి నూతన ఆలయ ప్రారంభోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. గ్రామస్థులు, పూజారి బత్తులయ్య సహకారంతో ఇడగొట్టు సత్యప్ప (కార్పొరేటర్) వారి కుటుంబ సభ్యులు తమ సొంత నిధులతో ఈ ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసినట్లు తెలిపారు. సాక్షాత్తు శ్రీ వీర మల్లేశ్వర స్వామి స్వరూపమైన పెద్దగొడుగు స్వామిని భక్తులు పెద్దఎత్తున దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి దర్శనానికి విచ్చేసిన భక్తాదులకు నిర్వాహకులు అన్నప్రసాధాలను ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమనికి టీడీపి వడ్డెర సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు వడ్డే వెంకట్, గ్రామస్థులు హాజరయ్యారు.

10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రీ పంపిణి

విశాలాంధ్ర - సుండుపల్లి : మండలంలో ప్రసిద్ధి గాంచిన బ్రైట్ ట్యూషన్ లో గల 96 మంది విద్యార్థులకు ట్యూషన్ ఫౌండర్ యాస్మీన్ పరీక్ష సామాగ్రి అయిన ప్యాడ్స్, పెన్స్, జామెంట్రీ బాక్స్ లను పదివేల విలువ చేసే పరీక్ష సామాగ్రిని పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత సంవత్సరం మా ట్యూషన్లో 100 శాతం పిల్లలు ఉత్తిర్నులైనారు. ఈ సారి కూడా విద్యార్థులందరూ మంచి మార్కులతో పాసై తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలని, క్రమశిక్షణ తో మెలిగి బంగారు భవిష్యత్ ను నిర్మించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు ఇస్మాయిల్ పాల్గొన్నారు.

శివపార్వతుల కళ్యాణంలో సుగవాసి

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: రాయచోటి పట్టణం పాత రాయచోటి శ్రీదాక్షాయణి సమేత శ్రీఅగస్త్యేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు జరిగాయి. ముఖ్యఅతిథిగా టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయ చోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు,ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి స్వామివారికి ప్రసాద్ బాబు చేత ప్రత్యేక పూజలు జరిపించారు. తరువాత శివపార్వతుల కళ్యాణంలో పూజలు చేసి అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు,ప్రసాద్ బాబుకు ఘూజమాల వేసి శాలువతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అంద జేశారు. ఆలయ కమిటీ సభ్యులు విశ్రాంత ఉపాధ్యాయులు భక్తాసార్,మట్టే సుబ్బయ్య,,మంజుస్వామి, మండ్ల నరేష్, మండ్లి మహేష్,రూపేష్,దుర్గ ప్రసాద్ , సుదర్శన్, సాయి తేజ,సుగవాసి శ్రీనివాసులు, మన్నేరు రామాంజనేయులు,బడిశెట్టి రవి,మనోహర్,వాసు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలోనే మహిళలకు పెద్ద పీట

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా ఉద్ఘాటన

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లోనే మహిళలకు పెద్ద పీట వేసి వారి అభ్యున్నతి కోసమే అహర్నిశలు కృషి చేస్తూ సంతృప్తి స్థాయిలో సంక్షేమ పథకాలు అందిస్తున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని దీవించాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారు. శుక్రవారం 'గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో భాగంగా... కడప నగర పాలక సంస్థ 38/1 వ అల్మాస్ పేట సచివాలయం పరిధిలోని కార్పొటర్ షేక్ మగ్బుల్ బాషా ఆధ్వర్యంలో హరూన్ బజాజ్ షో రూమ్ రహమానియ మసీదు వద్ద నుండి గడప గడప కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రతి కుటుంబానికి లబ్ది చేకూరిందని ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక 38వ డివిజన్ కార్పొటర్ షేక్ మగ్బుల్ బాషా తో పాటు నాయకులు జఫ్రుల్ల, రమేష్ రెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హోమియో వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పట్టణ కేంద్రంలోని కొత్తపేట శివ రామాలయం వీధిలో శివాలయం దగ్గర నిర్వహించిన ఆయుష్ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు వైద్యులు నూర్ అలీషా, సౌభాగ్య లక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆయుష్ శాఖ జోనల్ అధికారి ఆదేశాల మేరకు శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. వైద్య శిబిరంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని వైద్య సేవలను వినియోగించుకున్నారన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది అయుబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

హెల్పింగ్ హాండ్స్ బ్లడ్ ఆర్గనైజషన్ సేవలు ఆదర్శం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా రాయచోటి కేంద్రంలోని శ్రీ దీప బ్లడ్ సెంటర్‌లో రక్తం కొరత లేని సమాజం నిర్మించాలి అని నిర్వహించిన శిబిరానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన హెల్పింగ్ హాండ్స్ బ్లడ్ ఆర్గనైజషన్ తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెల్పింగ్ హాండ్స్ ద్వారా రక్తధానం చేస్తున్న రాయచోటి రక్తదాతలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందన్నారు25 మంది రక్తదాతలతో ఏర్పాటు చేసిన ఈ సమూహం నేడు 30000 మంది రక్తదాతలతో విస్తరించడం అభినందనీయమని,3000 వేల యూనిట్లకు పైగా రక్తాన్ని, తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు కావలసిన రక్తాన్ని, డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న వారు కావాల్సిన ప్లేట్ లేట్స్ లను అందజేస్తూ రాయచోటి యువకులు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. రక్తదాన శిబిరంలో ఇంత మంది రక్తదాతలు రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ కీలక సభ్యులు నవాజ్, అబుజర్, సమీర్, మహ్హమ్మద్, సుఫియాన్, సంధర్, బలాజీ, రాజేష్ అలాగే రక్తదాతలు బ్లడ్ బ్యాంక్ సిబ్బంది ప్రసాద్, చంద్ర హాస్ తదితరులు పాల్గొన్నారు.

నేత్ర పర్వంగా ఉమామహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటి చెక్ పోస్ట్ శివ నంది సర్కిల్ లో శ్రీ ఉమా మహేశ్వర స్వామి దేవస్థానం నందు మహాశివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు నటరాజ స్వామి వారు శ్రీ ఉమా మహేశ్వర స్వామి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ గావించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం ప్రెసిడెంట్ ప్రతిభా జూనియర్ కళాశాల కరస్పాండెంట్,రాయచోటి శాఖ మానవత చైర్మన్,సీనియర్ భాజపా నాయకులు ఆరమాటి శివగంగి రెడ్డి వారి సతీమణి తో కలిసి స్వామి అమ్మ వార్ల కల్యాణోత్సవం లో పాల్గొన్నారు. భక్తులకు టిడిపి నాయకులు మడితాటి శ్రీనివాసులు రెడ్డి అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శివరాత్రి అనగానే అందరికీ వెంటనే గుర్తొచ్చేది ఉపవాసం, జాగరణ. ఈ రోజున ఉపవాసం ఉండి, రాత్రి జాగరణ చేస్తే పుణ్యం దక్కుతుందని భక్తులు ప్రగాఢంగా నమ్ముతారాన్నారు.

కళావతికి ఉత్తమ సేవా పురస్కారం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో ప్రభుత్వ గిరిజన సమీకృత బాలికల వసతిగృహ సంక్షేమ అధికారిగా విధులు నిర్వహిస్తున్న కళావతికి ఉత్తమ సేవా పురస్కారం లభించింది. ప్రతి ఏటా అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మహిళా అధికారులకు పురస్కారం అందజేయడం పరిపాటి. ఈ నేపథ్యంలో ఉత్తమ సేవలందించిన సంక్షేమ అధికారి కళావతికి కడపనగరంలో శుక్రవారం కలెక్టరు, ఐసిడిఎస్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీలక్ష్మిల అధ్వర్యంలో ఉత్తమ పురస్కార అవార్డును అందుకున్నారు. కళావతికి ఉత్తమ పురస్కారం లభించడం పట్ల సహచర ఉద్యోగులు హర్షం వ్యక్తంచేశారు.

రూ.60 లక్షలవ్యయంతో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పార్క్ ప్రారంభం

రూ.1.30 కోట్ల వ్యయంతో జర్నలిస్టుల కాలనీ వద్ద పార్కు ప్రారంభం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి జరుగుతోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.బి. అంజాద్ భాష అన్నారు. శుక్రవారం నగరంలోని కార్పొరేటర్ మహ మ్మద్ రఫీ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ పార్కును పార్కును, రిమ్స్ ఆస్పత్రి దగ్గరలోని జర్నలిస్ట్ కాలనీ వద్ద కార్పొరేటర్ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో పార్కును రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ బి అంజాద్ భాష చేతుల మీదుగా రిబ్బన్ కత్తిరించి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సీఎం జగన్ ప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. రూ.60 లక్షల అంచనా వ్యయంతో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పార్క్‌ను, రూ.1.30 కోట్ల అంచనా వ్యయంతో జర్నలిస్టుల కాలనీ వద్ద పార్కు ప్రారంభించామన్నారు. ఇలాంటి అభివృద్ధి ఏ ప్రభుత్వం లోనూ జరగలేదని అన్నారు. జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రి గా చేసుకోవాలని మరో ఎంతో అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముంతాజ్ బేగం కార్పొరేటర్లు మహమ్మద్ రఫీ, ప్రసాద్ రెడ్డి, త్యాగరాజు, అజ్మతుల్లా ఖాన్, అక్బర్ అలీ, మున్సిపల్ అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర, డి ఈ కరిముల్లా, నాయకులు నారపరెడ్డి సుబ్బారెడ్డి, తోటకృష్ణ, బంగారు నాగయ్య యాదవ్, చాక్లెట్ గౌస్, జమాల్ భాష, రమేష్ రెడ్డి, ఇతర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

శివుడికి ఘనంగా ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక మిట్టమల్లేశ్వ రాలయంలో శుక్రవారం శివుడికి వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వం ప్రసాద్, సిపిల్‌సప్లై డైరెక్టరు హాలు గంగాధర్‌రెడ్డిలు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వ హించారు. మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సుధీకర్‌రెడ్డి, జెసిఎస్ ఇన్‌చార్జి పార్నపల్లె కిశోర్, వైసీపీ నాయకులు జయప్రకాష్, చంద్ర, ప్రదీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల మండల వ్యాప్తంగా శుక్రవారం మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆ మేరకు పార్నపల్లె కోనమల్లేశ్వరాలయం, వనంబావి శివాలయం, బోనాల చినబావి శివాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆయా ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సకల సంపదలు కలగాలని, ఆపదల నుంచి గట్టెక్కించాలని, కరోనా వంటి మహమ్మారి దరిదాపుల్లోకి రాకుండా చూడాలని భక్తులు వేడుకున్నారు.

పట్ర సంక్షేమ సంఘం సమవేశాన్ని విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలోని చందమామ దాబా చెంతన ఉన్న ఎస్ఎన్‌బి కల్యాణ మండపంలో శనివారం జరిగే పట్ర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు పెద్ద పోతుల హనుమంతు రాయుడు, గౌరవ అధ్యక్షులు చిన్న ఆంజనేయులు, ఎక్సయిజ్ ఏ ఎస్పీ జల్లి రమేష్,గౌరవ అధ్యక్షులు కునపురి రామ్మోహన్, సంఘం పెద్దలు వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి, వైసీపీ నేత చల్లా వెంకట నారాయణ, కోశాధికారి రామ నాయుడు,రాష్ట్ర నాయకులు అధ్వర్యంలో సమావేశం జరుగుతుందన్నారు. అనంతరం పెద్దలకు సన్మాన కార్యక్రమం ఉంటుందన్నారు. కావున పట్ర కులస్థులందరూ తరలివచ్చి సమాదేశాన్ని జయప్రదం చేయాలని సునిల్ కోరారు.

పీలేరులో పోలీస్ యాక్ట్ అమలులో ఉంది: సీఐ

విశాలాంధ్ర-పీలేరు: పీలేరులో పోలీస్ యాక్ట్ 30 అమల్లో ఉందని పీలేరు అర్బన్ -సీఐ మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాటలాడుతు సభలు,సమావేశాలకు పోలీస్ అనుమతులు తప్పనిసరిగా ఉండాలని సిఐ మోహన్ రెడ్డి పేర్కొన్నారు.రాయచోటి డిఎస్పీ ఆదేశాల మేరకు ఈ 1 నుండి 31 వరకు 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని పీలేరు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో ఈ యాక్ట్ ప్రకారం మైకులు, సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించుకోవాలంటే తప్పకుండా పోలీసు అనుమతులు తీసుకుని జరుపుకోవాలని లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని పీలేరు సిఐ మోహన్ రెడ్డి మీడియాకు తెలిపారు.

టెన్త్ విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ

విశాలాంధ్ర-పీలేరు:- వాల్మీకిపురం జడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు రాష్ట్ర దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ ప్యాడ్లు, కలాలు, పెన్సిళ్ళు, రబ్బర్లు పంపిణీ చేశారు. పాఠశాలలో జరిగిన పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన తన తండ్రి జిల్లా వక్ఫ్ కమిటీ మాజీ అధ్యక్షుడు అబ్దుల్ జలీల్ సాహెబ్ జ్ఞాపకార్థంగా విద్యార్థులకు ఉచితంగా ప్యాడ్లు, కలాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ శ్రేణి మార్కులను సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలని, తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలన్నారు. అలాగే రాష్ట్రస్థాయిలో టాప్ టెన్ ర్యాంకులలో స్థానాన్ని సాధించేందుకు విద్యార్థులు పోటీపడాలని, టాప్ టెన్ లో రాణించిన విద్యార్థికి తాను రూ. 10,116 బహుమానంగా ఇవ్వనున్నట్లు, అలాగే మైనారిటీ సంక్షేమ దినోత్సవం నాడు ముఖ్యమంత్రి చేతులు మీదుగా సత్కరిస్తామన్నారు. ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, పూర్వ ప్రధానోపాధ్యాయు రాలు శ్రీదేవి, ఉపాధ్యాయులు శంకరప్ప, కరీముల్లా, గుల్జార్, అలీ ఖాన్,అయాజ్, మెహ రాజ్, నవాజియా బేగం, రోషన్ జమీర్, ఉర్దూ అకాడమీ గ్రంథాలయాధి, కారి ఆబిద్ హుస్సేన్, మైనారిటీ నాయకులు షాహిద్, సమీవుల్లా పాల్గొన్నారు.

27 మంది పేకాట రాయుళ్లు అరెస్ట్

విశాలాంధ్ర-మదనపల్లి: పేకాట ఆడుతున్న 27మందిని పోలీసులు అరెస్టు చేశారు. పేకాట రాయుళ్ల అరెస్టుకు సంబంధించి ఒకటవ పట్టణ సిఐ వల్లి భాష శుక్రవారం మీడియాకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మదనపల్లి పట్టణంలోని నీరుగట్టు వారిపల్లె రామిరెడ్డి లేఅవుట్లో పెద్ద ఎత్తున పేకాట ఆడుతున్నట్లు ముందస్తు సమాచారం అందిందన్నారు. వెంటనే సిబ్బందితో వెళ్లి పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి మొత్తం 27 మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకుని వారి వద్ద రూ.61,050 వేల నగదును సీజ్ చేసినట్లు తెలిపారు. పట్టుబడిన వారిని పోలీస్ స్టేషన్ కు తరలించి విచారణ అనంతరం వారిపై ఏపీ గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశామని సీఐ తెలిపారు.

జిల్లా ఆస్పత్రి వైద్య సిబ్బందిపై దాడి

పోలీసుల అదుపులో నిందితులు

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది, సెక్యూరిటీ, పారిశుధ్య కార్మికులపై రోగి అటెండర్లు శుక్రవారం ఉదయం దాడి చేశారు. చిన్న పిల్లల వార్డుకు వెళ్లే దారి ఇది కాదు.. వేరే దారిలో వెళ్లాలని చెప్పిన పాపానికి దాడి చేశారు. దాడిని సెక్యూరిటీ గార్డు, ఆస్పత్రి ఔట్ పోస్టు పోలీస్ కానిస్టేబుల్ భాస్కర్ నాయక్ అడ్డుకోబోయిన విన కుండా దాడి చేశారు. దాడిలో స్వీపర్ గంగాదేవి, సెక్యూరిటీ కార్డు రమేష్, హరి, శాంతకుమారిలు గాయపడ్డవారిలో ఉన్నారు. ఆస్పత్రి సిబ్బందిపై మూకు మ్మడిగా దాడి చేయడంతో ఉద్రిక్తత నెలకుంది. సమాచారం అందుకున్న రెండో పట్టణ పోలీసులు వెంటనే జిల్లా ఆస్పత్రికి చేరుకుని దాడికి పాల్పడ్డ నలుగురిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు విచారణ చేస్తున్నారు.

వాల్మీకి, బోయ శంఖారావసభ కరపత్రాల ఆవిష్కరణ

విశాలాంధ్ర-మదనపల్లి : వాల్మీకి బోయల ఎస్టీ పునరుద్ధరణే లక్ష్యంగా వాల్మీకి సంఘాలన్నీ రాజకీయాలకు అతీతంగా ఏకైమై ఈనెల 24వ తేదీన అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణంలో భారీ ఎత్తున వాల్మీకి/బోయ శంఖారావసభను నిర్వహించతలపెట్టారు.దీనిని పురస్కరిం చుకొని శుక్రవారం చిత్తూరు బస్టాండ్ సర్కిల్ వాల్మీకి విగ్రహం వద్ద శంఖారా వసభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నల్లబోతుల సుదర్శన్ బాబు,పొదల నరసింహులు,నాగినేని గోవిందు,మేకల విజయ్ మోహన్,మక్కినేని వేణుగోపాల్,ముత్తరాసి హరికృష్ణ, మారా కృష్ణమూర్తి,తవళం లక్ష్మన్న,కోటికి శేఖర్,కొత్తపుడం శంకర,కోటికి శ్రీనివాసులు పాల్గొన్నారు.

శివనామస్మరణలతో పులకించిన శివాలయాలు

విశాలాంధ్ర-మదనపల్లె రురల్: శివనామస్మరణలతో శివాలయాలు మార్మోగిపోయాయి. శివరాత్రిపండుగ సందర్భంగా మదనపల్లె పట్టణంలో శుక్రవారం శివాలయాల్లోప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. భక్తులు శివరాత్రి పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. స్థానిక దేవళంవీధిలోని సోమేశ్వరస్వామి ఆలయంలో తెల్లవారుజాము నుంచి నాలుగు యామాలు పూజలు చేశారు. అర్చకులు ఫణికుమార్ శర్మ ఉదయంపంచఫలమృత మహాన్యాస రుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయాన్నిపూలతో అలంకరించారు. భక్తుల కోసం క్యూలైన్లు ఏర్పాటు చేశారు. భక్తులకు ప్రసాదాలు వితరణ చేశారు. స్థానిక సీటీఎం రోడ్డులోనిమంజునాథస్వామి ఆలయంలో స్వామికి ప్రత్యేక అలంకరించి పూజలు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. స్థానిక వరాలఆంజనేయస్వామి ఆలయంలో ఆంజనేయస్వామిని రుద్రాక్షలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతయ్య బంగ్లా వీధిలోని పంచాలింగాల మల్లికార్జునస్వామిఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులే స్వయంగా శివలింగాలకుపాలాభిషేకం చేశారు. దేవతానగర్ లోని రాజరాజేశ్వరి ఆలయంలో రాజరాజేశ్వరస్వామికి పూజలు చేశారు. నీరుగట్టు వారిపల్లెలోని నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మదనపల్లె మండలంలో సీటీఎంలో గవి గుండులో వెలసిన గవిగంగాధరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు కుమారస్వామి, బాలాజీలు ప్రత్యేక అభిషేకాలు చేశారు.కాశీవిశ్వేశ్వర్ స్వామి, మదనపల్లె మండలం వేంపల్లెలోనిమల్లయ్యకొండలోని మల్లికార్జునస్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

మీట్స్ లో జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, మదనపల్లె నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐఐసీ కో ఆర్డినేటర్ డాక్టర్ గీత దేవి మాట్లాడుతూ సృష్టికి మూలం మహిళ అని,మహిళ అనుకుంటే ఎంత పని అయిన, ఏ పని అయిన సాధిస్తుంది అని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలంతా శాంతియుతంగా జీవించేందుకు చర్యలు తీసుకోవడానికి ఐక్యరాజ్య సమితి కట్టుబడి ఉందని ప్రకటించింది. మహిళలు అన్ని రంగాలలో పోటీ పడుతూ విజయం సాధిస్తున్నారు అని తెలిపారు. ఆమె మాట్లాడుతూ వివక్ష వేధింపులు, సాధింపులున్నా, అవకాశాలు రాకపోయినా, అవమానాలు ఎదు రైనా మహిళలు వాటిని ధైర్యంగా ఎదు ర్కొని ముందుకు సాగాలన్నారు. స్త్రీ సమానత్వం, సాధికారతే సమాజ ప్రగతికి మూలమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ కల్పన మాట్లాడుతూ ఇంటాబయట మహిళలు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివన్నారు సమాజంలో మహిళను గౌరవించడం, సమానత్వం, ప్రాధా న్యాత ఇవ్వడంతోపాటు తగిన స్వేచ్ఛా స్వాతంత్రాలు కల్పిస్తే ప్రతిరోజు మహిళ దినోత్సవమే అవుతుందన్నారు. ఈ సందర్భంగా మహిళలకు నిర్వహించిన కార్యక్రమాలలో బహుమతులను అందజేశారు.

బీసీలు అంటే బ్యాక్ వర్డ్ క్లాసెస్ కాదు బ్యాక్‌బోన్ క్లాసెస్ :దొమ్మలపాటి

విశాలాంధ్ర-మదనపల్లి : నియోజకవర్గ కార్యాలయం నందు మదనపల్లె మాజీ శాసనసభ్యులు, నియోజ కవర్గ ఇంచార్జి దొమ్మల పాటి రమేష్ ఆదేశాల మేరకు మదనపల్లె నియోజకవర్గ యువ నాయకులు దొమ్మలపాటి యశశ్వీ రాజ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ మ్యానిఫెస్టో లోని కళలకు రెక్కలు పథకం గురించి తెలుగు మహిళా నాయకులు పత్రికా విలేఖరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ. ముందుగా నారిమనులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసి తెలుగు దేశం, జనసేన పార్టీ అధికారంలోకి రాగానే మహిళా సాధికారత దిశగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మరో కీలక ముందడుగు వేశారు.

గూగుట్ట కోనలో ఘనంగా శివరాత్రి వేడుకలు

విశాలాంధ్ర-బి కొత్తకోట: మండలంలోని బీరంగి పంచాయతీ గూగుట్ట కోనలో వెలిసిన బండి అన్న స్వామి ఆలయంలో ఆలయ పీఠాధిపతి లక్ష్మీపతి ఆధ్వర్యంలో శివరాత్రి సందర్భంగా శుక్రవారం వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ఇక్కడ 221 దేవతా విగ్రహాలతో పాటు స్ఫటిక లింగం ఏర్పాటు చేశారు ఎంతో ఆహ్లాదకరంగా ఉండే ఈ గూగుట్ట కోనలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆంధ్ర తో పాటు కర్ణాటక రాష్ట్రం నుండి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు స్ఫటిక లింగం ఆకారంలో ఉన్న శివునికి అభిషేకాలు ప్రత్యేక అలంకరణ భక్తులకు ఆకట్టుకున్నాయి అదేవిధంగా ఇక్కడ గోశాల కూడా ఉండడంతో గోమాతలకు భక్తులు పూజలు నిర్వహించారు . స్థానిక దిగవ బస్టాండ్లలో వెలిసిన శివాలయంలో శివరాత్రి పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.భక్తులకు ఎలాంటి సమస్య లేకుండా బి.కొత్తకోట పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు

పేకాట రాయుళ్లు అరెస్టు

విశాలాంధ్ర- రామసముద్రం: పేకాట రాయుళ్లను అరెస్టు చేసి నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు రామసముద్రం ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు శుక్రవారం పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో దాడి చేసి 18 మంది ని అరెస్టు చేసి వారి వద్ద నుండి 69,500 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

కిషోర్ కుమార్ రెడ్డిని కలిసిన నక్క కుటుంబం

విశాలాంధ్ర- గుర్రంకొండ : మండల మాజీ ఎంపీపీ స్వర్గీయులు నక్క సిద్దులు కుటుంబం నగిరిపల్లిలో నల్లారి కిషోర్ కుమార్ రెడ్డితో ఆత్మీయ పలకరింపు నిర్వహించారు. మండలంలోని పట్టున్న నక్క కుటుంబం కలవడం చర్చనీయాంసంగా మారింది. ఈ సందర్భంగా నక్క సతీష్ మాట్లాడుతూ గుర్రంకొండ మండలము తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుంచి అహర్నిశలు కష్టపడ్డామని కులమతాలకు అతీతంగా ఉండి అందరితో కలిసిమెలిసి విభేదాలు లేకుండా కలిసిమెలిసి ప్రతి ఒక్క కార్యక్రమంలో ముందుండి తీసుకువెళ్లే వారమని కొన్ని అనువార్య కారణాల వల్ల పార్టీకి దూరంగా ఉండేవారమని తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభోగం రావాలని చంద్రబాబు నాయుడు మళ్లీ ముఖ్యమంత్రిగా చూడాలని కిషోర్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిపించాలని కృషి చేస్తూ మళ్లీ చురుకైన పాత్రతో ముందుకు వెళ్తామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ షేక్ నౌషాద్ అహ్మద్ ఎక్స్ ఎంపీటీసీ షేక్ ఏజాస్ అహ్మద్ టిడిపి నాయకులు పాల్గొన్నారు

యోగా తోనే సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-పీలేరు:-స్థానిక వి.ఎస్.ఎన్ విద్యాసంస్థల్లో ముందస్తుగా మహిళా దినోత్సవాన్ని యోగ సాధకులు వివిధ రకాల యోగాసనా బంగిమలతో మహిళా సాధికారతను చాటడం జరిగింది షీ సంస్థ అధ్యక్షురాలు పీవీఎస్ లక్ష్మి తెలియజేశారు గత 20 సంవత్సరములుగా షీ యోగ విద్యాలయం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా యోగ కు సంబంధించి అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని గత నెలలో వి.ఎస్.ఎన్ స్మార్ట్ కిడ్స్ ఆవరణలో ప్రారంభించబడిన నూతన యోగ కేంద్రంలో మహిళలు అత్యుత్సాహంతో వివిధ రకాల ఆసనాలను ప్రాణాయామాలను ధ్యానాన్ని నేర్చుకోవడం జరిగిందని తెలియజేశారు. విద్యాసంస్థల అధినేత్రి వడ్లమూడి మాధవి మాట్లాడుతూ గత నెల రోజులుగా తమ పాఠశాలలో షీ సంస్థ నిర్వహిస్తున్న యోగ తరగతులు మహిళలందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు.

జె.వి పేరుతో రైతు భవన్ ఏర్పాటు చేయాలి

28వ వర్ధంతి సభలో గాలి చంద్ర సిపిఐ జిల్లా కార్యదర్శి

విశాలాంధ్ర-కడప రూరల్ : నమ్మిన సిద్ధాంతాల కోసం, దోపిడీ లేని సమాజం కోసం చివరి వరకు పోరాడిన నిబద్ధతకు నిలువుటద్దం జె వెంకట్రామిరెడ్డి (జె.వి) అని శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన జె వి 28 వర్ధంతి సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అన్నారు. ఈ సందర్భంగా జె.వి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కడప జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన జె.వి ఉపాధ్యాయ వృత్తిని పక్కనపెట్టి ఉద్యమ బాటపట్టి విద్యార్థి యువజన రైతు సంఘాల ఏర్పాటులో కీలక పాత్ర పోషించారన్నారు. కార్యకర్తలకు సరళమైన భాషలో రాజకీయ సైతాంతిక అవగాహన కల్పించడంలో ఎంతో కృషి చేశారన్నారు. కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దడంలో తనదైన శైలిలో పనిచేశారన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శిగా భూమికోసం భుక్తి కోసం సాగిన వీరోచిత పోరాటాలలో అగ్ర భాగాన నిలిచారన్నారు. వెట్టి చాకిరి విముక్తి కోసం, అంటరానితనాన్ని రూపు మాపేందుకు అవిశ్రాంతంగా కృషి చేశారన్నారు. పార్టీపై నిషేధాలను లెక్కచేయకుండా అజ్ఞాతవాసంలో కూడా అణగారిన వర్గాల కోసం అహరహం కృషి చేశారన్నారు. గాలేరు నగరి లో అంతర్భాగమైన గండికోట ప్రాజెక్టు నిర్మాణం ప్రశ్నార్థకంగా మారిన దశలో ప్రాణాలను పణంగా పెట్టి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి 1996 ఫిబ్రవరి 29న చంద్రబాబు ప్రభుత్వాన్ని మెడలు వంచి శంకుస్థాపన చేయించిన ఘనత జె వి కి దక్కుతుందన్నారు. దీక్షల అనంతరం అనతి కాలంలోనే జేవీ చనిపోవడం విచారకరమన్నారు. ఈ సందర్భంగా రైతాంగ సమస్యలపై పోరాడిన రైతు నాయకుడు కామ్రేడ్ జె వి పేరుతో జిల్లా కేంద్రంలో రైతు భవన్ నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి ఎన్ వెంకట శివ, సహాయ కార్యదర్శి కేసి బాదుల్లా, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యం.వి సుబ్బారెడ్డి, పోతిరెడ్డి భాస్కర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వి గంగా సురేష్, రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పి మనోహర్ రెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు సావంత్ సుధాకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి వలరాజు, రైతు సంఘం నాయకులు ఎస్ శివ శంకర్ రెడ్డి, బాల చంద్రయ్య, చంద్రశేఖర్ రెడ్డి, నాగిరెడ్డి, ఏఐవైఎఫ్ సంజీవ్, నాగార్జున, ఏఐఎస్ఎఫ్ శివ గంగాధర్, గురయ్యా, కొండయ్య, పకీరప్ప తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు శ్యామలమ్మ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు శ్యామలమ్మ సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వికలాంగులు శ్రీమతి.టి. ప్రేమలతను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా శ్యామలమ్మ మాట్లాడుతూ భారత రాజ్యాంగం 128 వ రాజ్యాంగ సవరణ ఆమోదం వలన రాబోవు కొద్ది సంవత్సరాలలో భారతీయ మహిళలకు చట్టసభల్లో గౌరవనీయమైన స్థానం లభించనున్నదన్నారు. తమకందివచ్చిన మహా అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని మహిళా సాధికారతకు నిజమైన నిర్వచనం చేకూర్చేందుకు కృషి చేయాలన్నారు. మహిళలు తమ గృహాలకే పరిమితం కాకుండా, సామాజిక బాధ్యత, రాజకీయ, వివిధ రంగాల్లో కూడా రాణించాలని కోరారు. అలాగే బాల్య వివాహం అరికట్టేందుకు కృషి చేయాలని, ఇది అందరి బాధ్యతని ఆమె సూచించారు. మహిళా సంఘాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా నగర అధ్యక్షురాలు వేముల నాగరత్నగౌడ్, వి రమాదేవి, మహిళా విభాగం జిల్లా కార్యదర్శి, పైడికల్వ నాగరాణి, జిల్లా కార్యదర్శి, పిసిసి రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణే ముఖ్యం

మదనపల్లి పట్టణంలో పోలీస్ కవాతు

విశాలాంధ్ర-మదనపల్లి: సబ్ డివిజన్ పరిధిలో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ నిమిత్తం ఫ్లాగ్ మార్చ్ అన్నమయ్య జిల్లా ఎస్పీ బి కృష్ణారావు ఆదేశాల మేరకు మదనపల్లి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ శ్రీ జి. ప్రసాద్ రెడ్డి యొక్క ఆధ్వర్యంలో సబ్ డివిజన్ పరిధిలోని సి.ఐ లు, ఎస్సైలు సిబ్బంది మరియు ఎస్ ఎస్ బి ఫోర్స్ కమాండెంట్ మరియు సిబ్బంది రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని ఎన్నికల సమయంలో ప్రశాంత వాతావరణము కలిగించాలని ఉద్దేశంతో మదనపల్లి పట్టణంలోని చౌడేశ్వరి కళ్యాణ మండపం సర్కిల్ నుండి టిప్పు సుల్తాన్ గ్రౌండ్, ఎన్టీఆర్ సర్కిల్, మల్లికార్జున సర్కిల్, బెంగుళూరు బస్టాండు, నెహ్రూ బజార్, చిత్తూరు బస్టాండు, టౌన్ బ్యాంక్ సర్కిల్, సిపిఎం రోడ్డు మీదగా, అంబేద్కర్ సర్కిల్, గొల్లపల్లి క్రాస్ మరియు చౌడేశ్వరి దేవాలయం వరకు పట్టణంలో కవాతు నిర్వహించారు.

ఉర్దూ అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయండి

ఉప ముఖ్యమంత్రి యస్‌బి అంజాద్ బాషకు కోరిన రూట నాయకులు

విశాలాంధ్ర-కడప కార్పోరేషన్ : రాష్ట్రంలో ఉర్దూ అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ బి అంజాద్ బాష కు రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ (రూట) రాష్ట్ర సమన్వయకర్త ముహమ్మద్ అయ్యూబ్ , రాష్ట్ర కార్యదర్శి ఎహ్‌సానుల్లా ఖాన్ లు కోరారు. శుక్రవారం ఉదయం కడప నగరంలోని క్యాంపు కార్యాలయంలో వారు కలిసి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా (55,000) యాభై ఐదు వేల అంగన్ వాడి కేంద్రాలు ఉన్నప్పటికీ ఒక్క ఉర్దూ అంగన్వాడీ కేంద్రం కూడా లేదని, రాష్ట్రంలో లక్షల సంఖ్యలో మాతృభాష ఉర్దూ కలిగిన పసిపిల్లలు తమ మాతృభాషలో విద్యను అభ్యసించే అవకాశం కల్పించాలని కోరారు. ఉర్దూ అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు తో వేల మంది నిరుద్యోగ ముస్లిం యువతులకు కు ఉపాధి కల్పించినట్లు అవుతుందని, ఉర్దూ అంగన్వాడీ కేంద్రాలు ఉర్దూ ప్రాథమిక పాఠశాలల మనుగడకు పునాదిగా మారుతాయని తెలిపారు. ఉర్దూ అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటుకు కృషి చేస్తానని ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ బి అంజాద్ బాష హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రూట నాయకులు సికిందర్ బాష, గౌస్ అహ్మద్, ఖాజ మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

విశాలాంధ్ర - మైదుకూరు : దువ్వూరు గ్రామం లోని తిరుమల తిరుపతి దేవ స్థాన కళ్యాణ మండపము నందు కడప జిల్లా రచయితల సంఘం మరియు ఇరగంరెడ్డి కుటుంబ సభ్యుల సంయుక్త ఆధ్వర్యంలో డా. తవ్వా వెంకటయ్య రచించిన దువ్వూరు సీమలో ఇరగం రెడ్డి తిరుపాలరెడ్డి జీవిత, సామాజిక, రాజకీయ చరిత్ర పుస్తకావిష్కరణ సభలో మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్, డిసిసి బ్యాంక్ చైర్మన్ ఝాన్సీ, పలువురు రచయితలు, సాహితీవేత్తలు పాల్గొన్నారు.

కనుల పండుగగా బ్రహ్మంగారి గోవిందమాంబ కళ్యాణోత్సవం

ప్రభుత్వ లాంఛనాలతో పట్టు వస్త్రాలు, తలంబ్రాలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: కాలజ్ఞానకర్త శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయం నందు అంగరంగ వైభవంగా కనులపండుగగా వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి గోవిందమాంబ వార్షిక కళ్యాణ మహోత్సవం భక్తుల మధ్య వేద పండితుల మధ్య ఉభయదాతలతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి ప్రభుత్వం లాంఛనాలతో పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను రాష్ట్ర దేవదాయ శాఖ అధికారులు డిసిఓ చంద్రశేఖర్ చేతులమీదుగా అందించారు. ఉదయం తెల్లవారుజాము నుండే శ్రీ వీరబ్రహ్మేంద్ర సుప్రభాత సేవలు, నామసంకీర్తనం, పారాయణం, 8గంటలకు సపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, సహస్ర నామం, బలిహరణం, దీక్షాబంధనకరోత్సవం శాశ్వత ఉభయదాతలు శ్రీ పెనగమూరి చిన్న వెంకటసుబ్బయ్య వారి ధర్మపత్ని రాజ్యలక్ష్మి దొనకొండ ఆర్ఎస్ ప్రకాశం జిల్లా, 2గంటలకు నామసంకీర్తన భజన గెడి ఉత్సవం, రాత్రికి అంగరంగ వైభవంగా కళ్యాణమహోత్సవం నిర్వహించారు. ఏకాదశి(జాగరణ), నరనంది ఉత్సవం నిర్వహించారు. అదేవిధంగా బ్రహ్మంగారి నివాసం నుండి గ్రామస్తులు వీరబ్రహ్మేంద్రస్వామి, గోవింద మాంబకు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన మేళతాళాలతో మంగళ వాయిద్యాలతో పూర్వీకుల నుండి స్వాములవారికి సమర్పించారు. దేవస్థానం ఫిట్‌పర్సన్, జిల్లాదేవదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ శంకర్‌బాలాజి, ఆలయ మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఆధ్వర్యంలో భక్తులపై వసతులను ఏర్పాటుచేసి పనులను పరిశీలించారు. జగన్మాత ఈశ్వరిదేవి ఆలయం ప్రత్యేకంగా పార్వతి పరమేశ్వరులు కళ్యాణము మహోత్సవానికి ప్రత్యేకంగా నిర్వహించారు. ఆలయ మఠాధిపతులు వీరశివకుమార్ స్వామి ఆధ్వర్యంలో ఆలయ కార్యనిర్వాహకుల అధికారి జగన్‌మోహన్ రెడ్డి పర్యవేక్షణలో అమ్మవారి ఆలయంలో శివరాత్రి కళ్యాణమహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అదేవిధంగ ఆలయ సమీపంలో పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ప్రత్యేకంగా ఏర్పాట్లుచేశారు.

రేపు నూతన విద్యావిధానంపై

అవగాహనా సదస్సు

విశాలాంధ్ర-పులివెందుల: కడప నగరంలోని మేడా కన్వెన్షన్ సెంటరు నందు ఆదివారం నూతన విద్యా విధానంపై ఏర్పాటు చేయనున్న అవగాహనా సదస్సును విజయవంతం చేయాలని వైఎస్సార్ టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సికె వెంకటనాథరెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం 9గంటలకు పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి పర్యవేక్షణలో ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహిస్తారన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, ఉపన్యాసకులుగా డాక్టర్ జెవిఎన్ పరంజ్యోతి, అచలానంద మహరాజ్, అలాగే విశిష్ట అతిథులుగా కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాషా, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు కల్పలత, చంద్రశేఖర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు, సచివాలయ సంఘం అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, జేఏసీ నాయకులు హాజరవుతారన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా

నజీర్ అహ్మద్ నియామకం

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(ఏ పీసీసీ) అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి, ఏఐసిసి ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ మాణిక్యం ఠాగూర్ ఆమోదంతో 19మంది ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(ఏపీసీసీ) అధికారుల నియమాకాన్ని రాష్ట్ర మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి ప్రకటించారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ ప్రొద్దుటూరు నియోజకవర్గ ఇంచార్జ్ పీఎమ్‌డి నజీర్ అహ్మద్‌ను అధికార ప్రతినిధిగా నియమించారు. ఈ సంధర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నజీర్‌కు అభినందించారు.